01ATP16F_01ATP16F.qxd 16-10-2023 PM 11:02 Page 1

అనంతపురం/శ్రీ సత్యసాయి
తెలుగు జాతీయ దినపత్రిక
ప్రభాత వార్త
మంగళవారం 17 అక్టోబర్ 2023 పేజీలు : 04

# చంద్రబాబు స్కిల్ డెవలప్‌మెంట్ కేసులో ఆరోపణలలో సాక్ష్యాలేవీ..?

- సెక్షన్-17ఏ ప్రకారం ఎఫ్ఐఆర్ డేట్, అరెస్టు చేసిన రోజు ప్రధానమవుతుంది - అరెస్టు ప్రొసీజర్ పర్తిగాచట్ట వ్యతిరేకం..!
- సుప్రీం కోర్టు తీర్పు ద్వారా చంద్రబాబు కడిగిన ముత్యంలా వస్తారు..- టిడిపి సీనియర్ నేత పెరుమాళ్ల జీవానందరెడ్డి

**అనంతపురం, అక్టోబర్ 16 ప్రభాతవార్త బ్యూరో**

తెలుగుదేశం పార్టీ జాతీయ అధ్యక్షులు, మాజీ ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడుని స్కిల్ డెవలప్‌మెంట్‌కేసులో ఆరోపణలలో సాక్షాలు ఏవి అని, చంద్రబాబుని అరెస్టు చేసిన విధానం చట్ట వ్యతిరేకం అని సుప్రీం కోర్టు తీర్పుతో చంద్రబాబు కడిగిన ముత్యంలా వస్తారని గుంతకల్ నియోజకవర్గం తెలుగుదేశం పార్టీ సీనియర్ నాయకులు పెరుమాళ్ల జీవానందరెడ్డి పేర్కొన్నారు. అనంతరం జీవానందరెడ్డి మాట్లాడుతూ.. స్కిల్ డెవలప్‌మెంట్ స్కీం కాదు స్కాం అన్నారు. డెవలప్‌మెంట్ సెంటర్ లేవన్నారు. మిషన్లు కొనుగోలే చేయలేదన్నారు. విద్యార్థులకు స్కిల్ డెవలప్‌మెంట్ ప్రోగ్రాం కండక్ట్ చేయలేదన్నారు. కానీ విడ్డూరం ఏంటంటే ఆంధ్రప్రదేశ్‌లో ఇప్పటికీ కూడా స్కిల్ డెవలప్‌మెంట్ సెంటర్లు నడుస్తూ ఉన్నాయి. ఇప్పటికి కూడా మిషన్లు అన్ని చక్కగా వర్క్ చేస్తూనే ఉన్నాయి. ఈ స్కిల్ డెవలప్‌మెంట్ సెంటర్‌ల నుంచి ట్రైనింగ్ తీసుకున్న వాల్లు అదే విధంగా ఈ సర్టిఫికెట్ల ద్వారా ఉద్యోగాలు పందిన వారు అందరూ ఈ రోజు రోడ్ల మీదకు వచ్చి మరీ మేము ఈ ప్రోగ్రాం వల్ల ఎంతో లబ్ది పొందామని చెబుతున్నా కూడా ఈ వైసిపి ప్రభుత్వం కళ్లు ఉన్న ప్రభోదిలా నడిస్తున్నదని, నేరారోపణ చేయడానికి కీనస సాక్షాలు లేవని ఇంతవరకు బాబుకి ఆర్థిక లబ్ది



మాట్లాడుతున్న టిడిపి సీనియర్ నేత పెరుమాళ్ల జీవానందరెడ్డి

చేకూరినట్లుఎటువంటి సాక్షాలు కోర్టు వారికి అందించలేదన్నారు. చట్టంలో పొందుపరిచిన సెక్షన్-17 ఏ ప్రకారంగా నేరారోపణ కలిగిన ప్రభుత్వ అధికారిని అరెస్టు చేయడనికి ముందస్తుగా ఉన్నతాధికారి అనుమతి తప్పనిసరి అని తెలిసి కూడా బాబు ముఖ్యమంత్రిగా గతంలో పనిచేశారు. కాబట్టి క నీసం గవర్నర్ అనుమతి తప్పనిసరి అని పేర్కొన్నారు. గవర్నర్ అనుమతి కోరితే గవర్నర్ సాక్షాలు అడుగుతారు కనుక గవర్నర్ అనుమతి అవసరం లేదని బుకాయిస్తూ సెక్షన్ 17ఏ 2018లో వచ్చిందని కానీ నేరం అంతకన్నా ముందే జరిగిందని సిఐడి వారు తాము చేసిన తప్పుని ఒప్పుగా న్యాయవాదుల ద్వారా సమర్థించుకుంటున్నారు. వాస్తవానికి సెక్షన్-17ఏ ప్రకారం ప్రభుత్వ విధి న ఇర్వహణ చేస్తున్న వారిని 2018 నుంచి అరెస్టు చేయవలసి వస్తే ఉన్నతాధికారి అనుమతి తప్పనిసరి కాబట్టి నేడో.. రేపో.. అత్యున్నత న్యాయస్థానంలో ప్రధాన న్యాయమూర్తులు ఈ సత్యాన్ని దేశ వ్యాప్తంగా జగన్ ప్రభుత్వానికి బుద్ధి వచ్చేలా గువ్వ గుయ్యి మనేల చారిత్రాత్మక తీర్పు ఇవ్వబోతున్నారని ఆశాభావం వ్యక్తం చేశారు. వైసీపీ ప్రభుత్వ వైఫల్యాలను ఎండగడుతున్న ప్రతిపక్ష నేతలపై తప్పుడు కేసులు పెట్టడంలోనే జగన్ పాలన పూర్తయింది అన్నారు. ఇచ్చిన వాగ్దానాలు మరిచి సీఎం జగన్‌రెడ్డికి గుర్తు చేస్తూ కరెంటు బిల్లులు బాదుడే బ ఆదుడు అని ఇసుక మాఫియా నారా చంద్రబాబునాయుడుని హయాములో ఫ్రీగా దొరుకుతున్న ఇసుక ప్రకృతి

మిగతా 4లో...

# అర్జీల పరిష్కారంలో జాప్యం ఉండరాదు

- జిల్లా కలెక్టర్ ఎం.గౌతమి



అర్జీలు స్వీకరిస్తున్న కలెక్టర్ ఎం.గౌతమి, అధికారులు

**అనంతపురం కలెక్టరేట్, అక్టోబర్ 16 ప్రభాతవార్త**

జగనన్నకు చెబుదాం, స్పందన అర్జీల పరిష్కారంలో ఎలాంటి జాప్యం వుందరాదని జిల్లా కలెక్టర్ ఎం.గౌతమి సంబంధిత సంబంధిత అధికారులను ఆదేశించారు. సోమవారం అనంతపురం కలెక్టరేట్‌లోని రెవెన్యూ భవన్‌లో నిర్వహించిన జగనన్నకు చెబుదాం, స్పందన గ్రీవెన్స్ కార్యక్రమంలో పాల్గొని ప్రజల నుండి జిల్లా కలెక్టర్ ఎం.గౌతమి అర్జీలను స్వీకరించారు. జిల్లా కలెక్టర్‌తో పాటు ప్రజల నుండి అర్జీలు స్వీకరించే కార్యక్రమంలో జాయింట్ కలెక్టర్ కేతన్‌గార్గ్, డిప్యూటి కలెక్టర్లు శ్రీనివాసులు, సుధారాణి, ఆన్‌సెట్ సిఇఓ కేశవ నాయుడు, డిపిఓ ప్రభాకర్‌రావు, వివిధ శాఖల జిల్లా అధికారులు, తదితరులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ ప్రజల నుండి 323 అర్జీలు స్వీకరించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ జగనన్నకు చెబుదాం, స్పందన అర్జీలను నాణ్యతగా పరిశీలించడంలో అధికారులు దృష్టి పెట్టాలన్నారు. నాణ్యత కలిగిన పరిష్కారం చూపించి అర్జీదారుని సంతకం తీసుకుని ఎండా ర్స్‌మెంట్ చేయాలని, అర్జీదారుని సంతకం లేకుండా పిటిషన్‌ని క్లోజ్ చేయరాదన్నారు. అనంతరం స్థిరమైన అభివృద్ధి లక్ష్యాల స్థానికీకరణలో భాగంగా బాల్య వివాహ రహిత భారతదేశం, బాల్య వివాహ రహిత ఆంధ్రప్రదేశ్‌కు సంబంధించి బాల్య వివాహం వల్ల కలిగే దుష్పరిణా మాలపూ జాయింట్ కలెక్టర్, జిల్లా అధికారులతో ఐసిడిఎస్ పిడి ప్రతిజ్ఞ చేయించారు. ఈ కార్యక్రమంలో సిపిఓ అశోక్‌కుమార్‌రెడ్డి, డిఆర్‌డిఏ పిడి నరసింహారెడ్డి, డిపిఓ ప్రభాకర్‌రావు, వ్యవసా యశాఖ జెడి ఉమామహేశ్వరమ్మ, ఐసిడిఎస్ పిడి శ్రీదేవి, డిఎఫ్ఓ శోభారాణి, నగరపాలక సంస్థ కమీషనర్ భాగ్యలక్ష్మి, ఆర్‌డబ్ల్యుఎస్ ఎస్ఇ ఇషాన్‌బాష, పిఆర్ ఎస్ఇ భాగ్యరాజ్, ఎపిఎస్‌పిడిసిఎల్ ఎస్ఇ సురేంద్ర, జిల్లా పరిశ్రమల కేంద్రం జనరల్ మేనేజర్ నాగరాజ్, డిటిడబ్ల్యుఓ అన్నాదొర, మెప్మా పిడి విజయలక్ష్మి, హార్టికల్చర్ డిడి రఘునాథరెడ్డి, ఏపిఎంఐపి పిడి ఫిరోజ్‌ఖాన్, వికలాంగుల సంక్షేమశాఖ ఎడి రసూల్, ఆరోగ్యశ్రీ జిల్లా కో ఆర్డినేటర్ కిరణ్‌కుమార్‌రెడ్డి, ప్రభుత్వ సర్వజన ఆసుపత్రి సూపరింటెండెంట్ డాక్టర్ వెంకటేశ్వరరావు, ఆర్‌అండ్‌బి ఎస్ఇ ఓబుల్‌రెడ్డి, కలెక్టరేట్ ఎఓ శ్రీధర్, కలెక్టరేట్ సూపరింటెండెంట్‌లు బాలాజీ, పుణ్యవతి, ఈశ్వరయ్యశెట్టి, విశ్వనాథ్, స్పందన తహశీల్దార్ వాణిశ్రీ, డిటిసి వీర్రాజు, బిసి కార్పోరేషన్ ఈడి సుబ్రమణ్యం, డిఎల్‌డిఓ ఓబులమ్మ, వివిధ శాఖల జిల్లా అధికారులు, తదితరులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా పలువురు అర్జీదారులు అందచేసిన అర్జీల వివరాలు ఇలా వున్నాయి. తాడిపత్రి మండలం ఆలూరు గ్రామానికి చెందిన టి.రమణమ్మ అనే మహిళ మాట్లాడుతూ తాను 2022 మార్చి 24వతేదీన జగనన్న సంపూర్ణ గృహ హక్కు పథకం కింద 10 వేల రూపాయలను ఆలూరు సచివాలయంలో చెల్లించడం జరిగిందని, ఇంత వరకు తనకు పట్టా ఇవ్వలేదని, తనకు న్యాయం చేయాలని జిల్లా కలెక్టర్‌కు తెలిపారు. అదేవిధంగా ఆత్మకూరు మండలం బి.యాలేరు గ్రామానికి చెందిన మల్లే గంగాధర్‌రెడ్డి మాట్లాడుతూ బి.యాలేరు గ్రామంలో రెవెన్యూ సర్వేనెంబర్ 206లో తనకు 3.77 ఎకరాల పూర్వం పట్టా వుందని, దాదాపు వందేళ్ల పైబడి తాము అనుభవంలో వున్నామని, ఇదేళ్ల క్రితం ఉపాధి హామి కింద ఈ భూమిలో మామిడి, టెంకాయ చెట్లు నాటుకుని జీవనం సాగిస్తున్నామని ఈ భూమిని కొందరు ఆక్రమించుకోవాలని చూస్తున్నారని, న్యాయం చేయాలని కోరారు.

# ధనార్జనే ధ్యేయంగా కొండను యథేశ్చగా తవ్వేస్తున్నారు



హిటాచితో కొండను తవ్వుతున్న దృశ్యం





గ్రావెల్‌ను తరలిస్తున్న ట్రిప్పర్

- ఉత్తరకాలువ పనులకు అనుమతులు ఒకచోట.. తవ్వుతున్నది మరోచోట
- అధికారం మాదే.. ఎద్దైనా చేస్తాం.. ఎవరైనా ప్రశ్నిస్తే ఎమ్మెల్యే మనుషులం అంటున్న వైనం
- కాలువను సైతం పూడ్చివేసి హిటాచి, జేసిబిలతో కొండలో తవ్వకాలు ట్రిప్పర్లతో యథేశ్చగా గ్రావెల్ తరలింపు
- చోద్యం చూస్తున్న గనులు భూగర్భ, విజిలెన్స్, రెవెన్యూ, పోలీస్, పర్యావరణ శాఖల అధికారులు..?

**పామిడి, అక్టోబర్ 16 ప్రభాతవార్త**

పర్యావరణాన్ని పరిరక్షిద్దాం.. మానవాలి మనుగడకు చర్యలు చేపడుతామని ప్రభుత్వం ప్రచార మాధ్యమాల్లో ప్రకటిస్తున్నప్పటికీ అధికారపార్టీకి చెందిన కొందరు స్థానిక ఎమ్మెల్యే వై.వెంకట్రామిరెడ్డి పేరు చెప్పుకుని అవేమీ మాకు వర్తించవంటూ పర్యావణంలో బాగమైన కొండను సైతం తవ్వి పిండిచేస్తూ సొమ్ము చేసుకుంటున్నా పట్టించుకునే నాథుడు కరువవ్వటం కారణంగా ప్రభుత్వ లక్ష్యం నీరుగారుతోంది.

వివరాలు 4లో...

# జోహార్ శ్రీ ఆద్య..

- శాంతియుత ర్యాలీకి హాజరైన వేలాదిమంది
- పోలీసుల నిర్లక్ష్యంపై నినాదాలు



టిడిపి జిల్లా ప్రధాన కార్యదర్శి అంబికా, తదితరులు



పాల్గొన్న వైసిపి ఇన్‌చార్జ్ దీపికవేణు, తదితరులు



భారీగా ప్రజలు తరలివచ్చిన దృశ్యం

**హిందూపురం, అక్టోబర్ 16 ప్రభాతవార్త**

ద్విచక్రవాహనదారుడి రాష్ డ్రైవింగ్ కారణంగా రోడ్డు ప్రమాదంలో ఇటీవల ప్రాణాలు కోల్పోయిన 8 ఏళ్ల చిన్నారి కట్టా శ్రీఆద్య స్మారకార్థం హిందూ పురంలో సోమవారం సాయంత్రం చేపట్టిన శాంతియుతర్యాలీకి స్వచ్ఛంధంగా వేలాది మంది ప్రజలు కొవ్వొత్తులు చేతపట్టుకుని హాజరయ్యారు. చిన్నారి శ్రీఆద్య చిత్రంతో కూడిన ఫ్లెక్సీలు పట్టుకుని కుటుంబసభ్యులతో ర్యాలీ చిన్నమార్కెట్ సర్కిల్ నుండి మెయిన్‌బజార్ మీదుగా సద్భవన సర్కిల్ వరకు కొన సాగింది. శ్రీఆద్య అమర్‌రహే అంటూ, పోలీసుల నిర్లక్ష్యవైఖరి నశించాలి, రాష్ డ్రైవింగ్ అరికట్టాలి అంటూ పెద్దఎత్తున ప్రజలు నినాదాలు చేశారు. ఆర్యవైశ్య, వివిధ కుల సంఘాల ప్రతినిధులు, అన్ని రాజకీయ పార్టీల నాయకులు, వివిధ సంఘాల ప్రతినిధులు, ప్రెస్‌క్లబ్ సభ్యులు, తదితరులు హాజర య్యారు. వైసిపి నియోజకవర్గం ఇన్‌చార్జ్ దీపిక, నాయకులు గుడ్డంపల్లి వేణురెడ్డి, కొండూరు వేణుగోపాల్‌రెడ్డి, మధుమతిరెడ్డి, మున్సిపల్‌చైర్‌పర్సన్ ఇంద్రజ, వైస్‌చైర్మన్ బలరామిరెడ్డి, కౌన్సిలర్లు శివకుమార్, తదితరులు, టిడిపి జిల్లా ప్రధాన కార్యదర్శి అంబికా లక్ష్మినారాయణ, పట్టణ అధ్యక్షులు డిఇ రమేష్, చంద్రమోహన్‌యాదవ్, కాంగ్రెస్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి బాలాజీమనోహర్, చాంబర్ ఆఫ్ కామర్స్ సత్యసాయి జిల్లా అధ్యక్షులు బైసాని రాంప్రసాద్, బిజెపి అసెంబ్లీ కన్వీనర్ ఆదర్శ్, తదితరులు భారీ సంఖ్యలో పాల్గొన్నారు.

# ఇళ్ళ నిర్మాణాలు వేగవంతంగా పూర్తి చేయండి

- మౌళిక సదుపాయాలు, ప్రతి ఇంటికి సోక్‌పిట్ ఏర్పాటు చేయండి - జిల్లా కలెక్టర్ పి.అరుణ్‌బాబు

**శ్రీసత్యసాయిజిల్లా, అక్టోబర్ 16, ప్రభాతవార్త ప్రతినిధి:**

శ్రీసత్యసాయి జిల్లా వ్యాప్తంగా నవరత్నాలు-పేదలందరికీ ఇళ్ళు పథకం క్రింద జగనన్న కాలనీల్లో ఇళ్ళనిర్మాణాలను వేగవంతంగా పూర్తి చేయాలని జిల్లా కలెక్టర్ పి.అరుణ్‌బాబు సూచించారు. సోమవారం స్థానిక కలెక్టరేట్‌నందు స్పందన హాలులోమండల ప్రత్యేక అధికారులు, తహశీల్దార్లు, ఎంపిడిఓలు తదితర అధికారులతో జిల్లా కలెక్టర్‌తో పాటు ఇన్‌చార్జ్ సంయుక్త కలెక్టర్ కార్తీక్, డిఆర్‌ఓ కొండయ్య, ఆర్‌డిఓ భాగ్యరేఖ తదితరులతో నాడు-నేడు, ఈ క్రాప్ బుకింగ్, పభ్రుత్వ ప్రాధాన్యభవనాల నిర్మాణ పనులు తదితర వాటిపై వీడియోకాన్ఫరెన్స్ ద్వారా సమీక్షించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ, జగనన్న కాలనీల్లో త్రాగునీటి, విద్యుత్ కనెక్షన్లు, మరుగుదొడ్లు, సోక్‌పిట్‌ల ఏర్పాటు, తదితర మౌళిక సదుపాయాలు కల్పించాలని, బిల్లులు, పురోగతి స్టేజి వారిగా ఎప్పటికప్పుడు ఆన్‌లైన్‌లో అప్‌లోడ్ చేయాలని సూచించారు. హౌసింగ్ ఎఇలు, ఇంజనీరింగ్ అసిస్టెంట్లు ప్రత్యేక శ్రద్ధ వహించి ఇళ్ళ నిర్మాణాలలో మంచి ఫలితాలు సాధించాలన్నారు. గ్రామ సచివాలయ ఇంజనీర్లు పభ్రుత్వ ప్రాధాన్యత భవన నిర్మాణాల్లో మీ పనితీరు మెరుగుపడాలన్నారు. జగనన్న ఆరోగ్యసురక్ష శిబిరాలలో ఖచ్చితంగా ఎంపిడిఓల, తహశీల్దార్లు, వైద్యసిబ్బంది, నిరంతరం ఉండాలన్నారు. మండలప్రత్యేక అధికారులు పర్యవేక్షణ కలిగి ఉండాలని, గ్రామీణ ప్రాంతాలలో అక్టోబర్ 31 వరకు వైద్యశిబిరాలు నిర్వహించడం జరుగుతుందన్నారు. పట్టణ ప్రాంతాలలో నవంబర్ 10 వరకు జగనన్న ఆరోగ్య సురక్ష శిబిరాలు నిర్వహించడం జరుగుతుందని పేర్కొన్నారు. శిబిరాలు ప్రాపర్‌గా అరెంజ్‌మెంట్ చేసుకోవాలని అధికారులు హెచ్చరించారు. ఆయా గ్రామాలలో ప్రతి రోజూరు నిర్వమించే 300 మంది జగనన్న ఆరోగ్యసురక్ష కకార్యక్రమాల్లో ఓపి సంఖ్య నమోదు అవుతూ ఉన్నదని,అందుకు సరిపడమందులు, కేస్ షీట్‌లను, గదులు, వైద్యులు వేచి యుండే గదులు వివిధ పరీక్ష కేంద్రాలను ముందుగానే సిద్ధంగా ఉంచుకోవాలన్నారు.



ప్రజల నుండి అర్జీలు స్వీకరిస్తున్న జిల్లా కలెక్టర్

### అర్జీదారుల సమస్యలకు నాణ్యమైన పరిష్కారం చూపాలి

జిల్లా కలెక్టరేట్ నందు, మరియు, డివిజన్, మండల, గ్రామ స్థాయిలో ప్రజల నుండి స్పందన కార్యక్రమానికి విచ్చే అర్జీ దారుల సమస్యలకు నాణ్యమైన పరిష్కారం చూపాలని శ్రీసత్యసాయి జిల్లా కలెక్టర్ పి.అరుణ్‌బాబు ఆయా శాఖల అధికారులకు సూచించారు. సోమవారం పుట్టపర్తి కలెక్టరేట్‌నందు నిర్వహించిన స్పందన కార్యక్రమంలో జిల్లా నలుమూలల నుండి విచ్చేసిన ప్రజలకు 180 అర్జీలను స్వీకరించారు. అనంతరం వివిధ శాఖల అధికారులతో మాట్లాడి అర్జీలు బియాండ్ ఎస్‌ఎల్‌ఎలోకి వెళ్ళకుండా సత్వరం నాణ్యమైన పరిష్కారం చూపాలని ఆదేశించారు.

# విద్యార్థినిని కాటేసిన ఉపాధ్యాయుడు

- సభ్య సమాజం తలదించుకునేలా ఘటన - విద్యార్థినిని గర్భవతిని చేసిన కామ పిశాచి
- ఉపాధ్యాయున్ని ఉరి తీయాలని ప్రజా సంఘాల డిమాండ్ - కేసు దర్యాప్తు చేస్తున్నట్లు డిఎస్పీ శ్రీలత వెల్లడి









మాట్లాడుతున్న డిఎస్పీ శ్రీలత

**కదిరి, అక్టోబర్ 16 ప్రభాతవార్త**

సభ్య సమాజం సిగ్గుపడేలా విద్యా బుద్ధులు నేర్పించాల్సిన గురువులే కీచకులుగా మారిపోతున్నారు. పవిత్రమైన ఉపాధ్యాయుని వృత్తిలో ఉన్న ఓ ప్రభుద్దుడు ఓ విద్యార్థినిని గర్భవితిని చేసిన సంఘటన శ్రీ సత్యసాయిజిల్లా తనకల్లు మండలంలో చోటు చేసుకుంది. మండల కేంద్రంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో 10వ తరగతి పూర్తి అయిన ఓ విద్యార్థినిని తెలుగు ఉపాధ్యాయుడు మాయమాటలు చెప్పి లొంగదీసుకున్నాడు. ప్రస్తుతం ఆ అమ్మాయి అనారోగ్యం పాలు కావడంతో ప్రభుత్వ ఆసుపత్రిలో పరీక్షించిన వైద్యులు సదరు బాలిక గర్భవతి అని తెలిపారు. ఈ ఘటనకు సంబంధించి తల్లిదండ్రుల ఫిర్యాదు మేరకు పోలీసులు కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నరు. ఇందుకు సంబంధించిన వివరాలను కదిరి డిఎస్పీ శ్రీలత మీడియాకు వెల్లడించారు. తనకల్లు మండలంలోని ఓ గ్రామానికి చెందిన విద్యార్థిని మండల కేంద్రంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో ఈ ఏడాది ఏప్రిల్‌లో 10వ తరగతి పూర్తి చేసిందని, తనకల్లులో ప్రభుత్వ జూనియర్ కళాశాలలో ఆగస్టు నెలలో ఇంటర్‌మిడియట్ మొదటి సంవత్సరంలో జాయిన్ అయిందని, జాయిన్ అయిన 10 రోజుల తర్వాత కళాశాలకు వెళ్ల లేదని, ఆ మేరకు విద్యార్థిని స్టేట్ మెంట్ ఇచ్చిందన్నారు. శనివారం కడుపు నొప్పితో బాధపడుతున్న విద్యార్థినిని ఆసుపత్రిలో జాయిన్ చేయించగా వైద్యులు పరీక్షించి గర్భవతి అని తెలిపారు. డెలివరీ అనంతరం రక్తం తక్కువగా ఉండటంతో కదిరికి తరలించగా అక్కడి నుంచి అనంతపురం ఆసుపత్రికి తరలించారన్నారు. విద్యార్థిని స్టేట్ మెంట్ ప్రకారం 10వ తరగతి చదువుతున్న సమయంలో తెలుగు ఉపాధ్యాయుడు ఈ దారుణానికి పాల్పడినట్లు తెలిపిందన్నారు. నింధితున్ని కష్టడీలోకి తీసుకుని విచారించి రిమాండ్‌కు తరలిస్తామన్నారు. విద్యార్థిని తల్లిదండ్రుల ఫిర ఆయదు మేరకు క్రైం నెంబర్ 120/123-సెక్షన్ 376 ఐపిసి 509 ఐపిసి, 516 ఐపిసి సెక్షన్ల కింద కేసులు నమోదుచేసినట్లు డిఎస్పీ శ్రీలత తెలిపారు.

### ఉపాధ్యాయున్ని ఉరి తీయాలి : ప్రజా సంఘాల నేతలు

విద్యా బుద్దులు నేర్పాల్సిన ఉపాధ్యాయుడే కామంతో కళ్లు మూసుకుని పోయి విద్యార్థినిని గర్భవతిని చేయడం సభ్య సమాజం తలదించుకునేలా ఉందని, వెంటనే ఉపాధ్యాయున్ని కఠినంగా శిక్షించి ఉరి శిక్ష విధించాలని ప్రజా సంఘాలు డిమాండ్ చేస్తున్నాయి. లేనిపక్షంలో పెద్ద ఎత్తున ఆందోళన కార్యక్రమాలు చేస్తామని హెచ్చరించారు.

# చంద్రబాబు చట్టానికి అతీతుడా

- రాజకీయ లబ్ది కోసమే టీడీపీ ప్రయత్నాలు
- సంక్షేమ విప్లవం అందిస్తున్న ఘనత సీఎం జగన్‌దే..
- అర్బన్ ఎమ్మెల్యే అనంత వెంకటరామిరెడ్డి



అంగన్‌వాడీల పౌష్టికాహారాన్ని పరిశీలిస్తున్న ఎమ్మెల్యే అనంత

**అనంతపురం సిటీ, అక్టోబర్ 16 ప్రభాతవార్త**

చంద్రబాబు అవినీతి చేశాడు కాబట్టే ఆధారాలతో జైలుకు వెళ్లాడని, చట్టం దృష్టిలో అందరూ సమానులేనని చట్టానికి చంద్రబాబునాయుడు ఏమన్నా అతీతుడా అని అనంతపురం అర్బన్ ఎమ్మెల్యే అనంత వెంకటరామిరెడ్డి పేర్కొన్నారు. నగరంలో సోమవారం జరిగిన జగనన్న ఆరోగ్యసురక్ష క్యాంపుల్లో ఎమ్మెల్యే పరిశీలించారు. ఈ సందర్భంగా అక్కడికి వచ్చిన ప్రజలతో వైద్యం అందుతున్న తీరును అడిగి తెలుసుకున్నారు. మెరుగైన వైద్యసేవలు ప్రజలకు అందేలా చూడాలని అక్కడ్ను సిబ్బందిని ఎమ్మెల్యే ఆదేశించారు. ఈసందర్భంగా ఎమ్మెల్యేమాట్లాడుతూ.. 76 ఏళ్ల స్వాతంత్ర్య భారతదేశలో ప్రజల ఆరోగ్యం, సంక్షేమం కోసం పని చేస్తూ మనసున్న నేతగా ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి సంక్షేమ విప్లవాన్ని అందిస్తున్నారని, కొనియాడారు. నాలుగున్నరేళ్ల

మిగతా 4లో...

# చంద్రబాబు ఆరోగ్యంతో చెలగాటమాడుతున్నారు

- ఆయనకు ఏమైనా జరిగితే పరిస్థితులు ఎలా ఉంటాయో ఊహించుకోండి
- చిన్న పిల్లాడి దగ్గర నుంచి పండు ముసలి వరకు అంతా ఖండిస్తున్నారు
- అయినా ఈ గుడ్డిప్రభుత్వానికి కనిపించడం లేదు
- మాజీ మంత్రి పరిటాల సునీత వ్యాఖ్యలు



పాంప్లెట్లను పంపిణీ చేస్తున్న దృశ్యం

**రామగిరి, అక్టోబర్ 16 ప్రభాతవార్త**

ప్రతిపక్షాలను ప్రజాస్వామ్య బద్ధంగా ఎదుర్కొనలేక కుట్ర రాజకీయాలతో సీఎం జగన్ ముందుకు వెళ్తున్నారని మాజీ మంత్రి పరిటాల సునీత అన్నారు. బాబుకోసం మేము సైతం కార్యక్రమంలో భాగంగా ఆమె రామగిరి మండలం, నసనకోట గ్రామంలో విస్తృతంగా పర్యటించారు. స్థానిక నాయకులు, కార్యకం ర్తతో కలిసి ఇంటింటికీ వెళ్లి చంద్రబాబు అక్రమ అరెస్టుకు సంబంధించిన కరపత్రాలను పంపిణీ చేశారు. చంద్రబాబుని స్కిల్ డెవలప్‌మెంట్ కేసులో ఎలా అరెస్టు చేశారు. అందులో నిజానిజాలు ఏంటి అన్నది ప్రజలకు వివరించే ప్రయత్నం చేశారు. ముఖ్యంగా గత కొన్ని రోజులుగా చంద్రబాబు ఆరోగ్యం క్షీణిస్తున్న విషయం గురించి ప్రజలకు అర్థమయ్యేలా పరిటాల సునీత వివరించారు. ఈ

మిగతా 4లో...

02ATP27_02ATP27.qxd 16-10-2023 PM 10:34 Page 1



## జగనన్న ఆరోగ్య సురక్ష పేదలకు రక్ష

హిందూపురం టౌన్, అక్టోబర్ 16 ప్రభాతవార్త



జగనన్న ఆరోగ్య సురక్ష కార్యక్రమంలో పాల్గొన్న దీపికావేణు

ప్రతి ఒక్కరికీ మెరుగైన వైద్యం అందాలన్న ఉద్దేశ్యంతో సిఎం జగన్‌మోహాన్‌రెడ్డి జగనన్న ఆరోగ్య సురక్ష వర్గానికి శ్రీకారం చుట్టారని, జగనన్న ఆరోగ్య సురక్ష పేదలకు రక్ష అని హిందూపురం వైసిపి నియోజకవర్గం సమన్వయకర్త దీపికావేణు అన్నారు. సోమవారం హిందూపురం రూరల్ పరిధిలోని బీరేపల్లిలోని పాఠశాలలో ఏర్పాటు చేసిన జగనన్న ఆరోగ్య సురక్ష కార్యక్రమంలో ఆమె పాల్గొన్నారు. ఈ సందర్భంగా దీపికావేణు మాట్లాడుతూ గర్భవతులు, బాలింతలకు ప్రజలకు ఉన్న అనారోగ్య సమస్యలు, అంటువ్యాధులు ఆరోగ్యశ్రీ కంటి వెలుగు పథకం తదితర వ్యాధులపై జగనన్న ఆరోగ్య సురక్ష కార్యక్రమంలో అవగాహన కల్పించడం జరుగుతుందని అంతేకాకుండా పిల్లల్లో అనారోగ్య సమస్యలు సాధారణ ఆరోగ్య సమస్యలు వున్న వారికి మందులు సలహాలు ఇచ్చి వ్యాధి నివారణ చర్యలు చేపట్టడం జరుగుతుందన్నారు. రాష్ట్రంలో ప్రజల ఆరోగ్యానికి పెద్దపీట వేస్తూ ఇప్పటికే ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి ఎన్నోమార్పులు తీసుకరావడం జరిగిందన్నారు. ప్రజారోగ్యానికి పెద్దపీట వేయాలన్న ముఖ్యమంత్రి ఆకాంక్ష మేరకు ప్రతి ఒక్కరు జగనన్న ఆరోగ్య సురక్ష కార్యక్రమంపై అవగాహన కల్పించాలని ఆమె కోరారు. ఈ కార్యక్రమంలో వైసిపి మండల కన్వీనర్ రాము, నాయకులు, కార్యకర్తలు, తదితరులు పాల్గొన్నారు.

## శ్రీగాయత్రీదేవి అలంకరణలో లేపాక్షి దుర్గమ్మ

లేపాక్షి, అక్టోబర్ 16 ప్రభాతవార్త



శ్రీమహాలక్ష్మీదేవి అలంకరకణలో దుర్గాదేవి

ప్రపంచ ప్రఖ్యాతిగాంచిన లేపాక్షి దుర్గా పాపనాగేశ్వర వీరభద్రస్వామి దేవాలయంలో వెలసిన దుర్గాదేవి శరన్నవరాత్రి ఉత్సవాలల్లో భాగంగా సోమవారం గాయత్రీదేవి అలంకరణ లో భక్తులకు దర్శనమిచ్చారు. ఈ సందర్భగా దుర్గాదేవి, వీరభద్రస్వామికి ఆలయ అర్చకులు లక్ష్మీనరసింహాశర్మ, శ్రీనివాసులు అభిషేకాలు, కుంకుమార్చనలు నిర్వహించారు. ఈ పూజా కార్యక్రమంలో ఆం ధ్ర, కర్ణాటకకు చెందిన భక్తులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు. దసరా ఉత ్సవాల సందర్భంగా ఈ నెల 23వతేదీ వరకు దుర్గాదేవి వివిధ అలంకరణలతో భక్తులకు దర్శనమివ్వనున్నారు. పూజా కార్యక్రమాలో ్ల భక్తులు అధిక సంఖ్యలో పాల్గొని అమ్మవారి కృపకు పాత్రులు కావాలని ఆలయ ఇఒ నరసింహమూర్తి కోరారు.

## బాల్యవివాహాల రహిత ఇండియాని చేద్దాం

బ్రహ్మసముద్రం అక్టోబర్ 16 ప్రభాతవార్త,



అవగాహన కల్పిస్తున్న సర్పంచ్ వనిత

బాల్యవివాహాల రహిత ఇండియాను చేద్దాం కార్యక్రమంలో భాగంగా మండల వ్యాప్తంగా సచివాలయా లలో పంచాయితీ కార్య దర్శులు సచివాలయ సిబ్బంది అంగన్‌వాడి కార్యకర్తలు ర్యాలీ నిర్వహించి బాల్యవివాహాలను చేస్తే చట్టపరమైన శిక్షలకు అర్హులౌతారని అవగాహన కార్యక్రమంలో భాగంగా కన్నేపల్లిలో పంఛాయితీ కార్యదర్శి వెంకట్‌రాముడు అధ్వర్యంలో ర్యాలీ,మానవహారం నిర్వహించి అవగాహన కల్పించారు.మండలంలోని యస్ కొండాపురం పంఛాయితీలో సర్పంచ్ మల్లేల వనిత అధ్యక్షతన బాల్యవివాహాలు చేస్తే పిల్లల భవిష్యత్తును తల్లిదండ్రులే నాశనం చేసినవారము అవుతామని అవగాహన కల్పించారు.

## బాల్య విహేల నిర్మూలనపై అవగాహన సదస్సు

కంబదూరు,అక్టోబర్ 16,ప్రభాతవార్త:



సమావేశంలో మాట్లాడుతున్న దృశ్యం

మండలంలోని పి.చెర్లోపల్లి గ్రామంలో సోమవారం ఆర్డీటీ సంస్థ ఆధ్వర్యంలో బాల్య వివాహాల నిర్మూలనపై అవగాహన సదస్సు నిర్వహించారు.ఈ కార్యక్రమానికి ఐసిడిఎస్ ప్రాజెక్ట్ సిడిపిఓ వనజాక్కమ్మ ముఖ్య అతిదిగా హజరైనారు.ఈ సందర్బంగా అమె మాట్లాడుతూ బాల్య వివాహాల నిషేదిత చట్టం 2006 ప్రకారం 19 సంవత్సరాల లోపు ఉన్న అడపిల్లలకు,21 సంవత్సరాల లోపు ఉన్న మగ పిల్లలకు పెళ్లి చేయడం నేరమని తెలిపారు.బాల్య వివాహాలను అరికట్టడం ప్రతి ఒక్కరి బధ్యతగా భావించి సమాజంలో మార్పును తీసుకోచ్చేందుకు ప్రయత్నించాలని కోరారు.గ్రామీణ ప్రాంతాలలో ఎక్కడైనా బాల్య వివాహాలు నిర్వహిస్తే జచివాలయ సిబ్బంది ఉన్నత అధికారుల దృష్టికి తీసుకు రావాలని వారు సూచించారు.ఈ కార్యక్రమంలో ఆర్డిటీ ఆదినారాయణ,ఐసిడిఎస్ సూపర్ వైజర్ పద్మజ,జ్యోతి లక్ష్మి,గ్రామ సంక్షేమ సహాయకుడు వన్నురుస్వామి, గ్రామ మహిళా సంరక్షణ కార్యదర్శి ఇందిర,ఆర్డిటీ సిఒ రామాంజనేయులు, ఉపాధ్యాయుడువన్యురుస్వామి,గ్రామ ప్రజలు,చిన్నారులు పాల్గొన్నారు.

## సాయి బాబా ఆలయ నిర్వాహకులు చంద్రశేఖర్ గుండె పోటుతో మృతి

కంబదూరు,అక్టోబర్ 16,ప్రభాతవార్త:



చంద్రశేఖర్(ఫైల్ ఫోటో)

మండల కేంద్రంలోని మల్లేశ్వర స్వామి ఆలయానికి వెళ్లే దారిలో నిర్మించబడిన సాయి బాబా ఆలయ నిర్వహకులు చంద్రశేఖర్(70) ఆదివారం సాయంత్రం గుండె పోటుతో మృతి చెందారు.ఈ విషయం తెలుసుకున్న బందువులు,మిత్రులు,భక్తులు ఆయన నివాసానికి చేరుకోని పార్థివ దేహానికి నివాళులర్పించారు.మృతిపూ పలువును దిగ్భ్రాంతి వ్యక్తం చేశారు.ఆయన అంత్యక్రియలను స్వగ్రమం అయిన కంబదూరులో సోమవారం నిర్వహించారు.చంద్రశేఖర్ దంపతులు ఉద్యోగం నుంచి విరామం పోందిన తర్వత కంబదూరులో సాయి బాబా ఆలయాన్ని నిర్మించి చాలా ఏళ్లు వారు ఆలయంలో సేవలందించిన విషయం తెలిసిందే.

## చీకటి వ్యాపారం

**- జోరుగా కెనాల్ మట్టి అక్రమంగా తరలింపు**

**- సెలవు రోజుల్లో జోరుగా మట్టి రవాణా**

విడపనకల్లు, అక్టోబర్ 16 ప్రభాతవార్త



జెసిబి సాయంతో టిప్పర్లతో మట్టిని తరలిస్తున్న దృశ్యం

అక్రమార్కుల దాటికి పకృతి సంపద కనుమరుగవుతోంది. ప్రభుత్వం మట్టి, ఇసుక రవాణాపై కఠిన నిబంధనలు విధించినా మట్టి మాఫియా మాత్రం విచ్చలవిడిగా మట్టిని తరలిస్తున్నా ఎవరూ పట్టించుకోవడం లేదనే విమర్శలు వస్తున్నాయి. రాత్రి సమయాల్లో మరియు సెలవు రోజుల్లో అక్రమార్కులు రెచ్చి పోతూ పదుల సంఖ్యలో ట్రాక్టర్లతో యధేచ్ఛగా మట్టిని తరలిస్తున్నారు.



ప్రైవేటు లేఅవుట్‌లో మట్టిని వేస్తున్న దృశ్యం

గుంతకల్లు బ్రాంచ్ కెనాల్ మట్టిని జెసిబి సాయంతో ఇష్టానుసారంగా తోడేస్తూ సొమ్ము చేసుకుంటున్నారు. ముఖ్యంగా రియల్ ఎస్టేట్ వ్యాపారులు సెలవు రోజుల్లో అధికారులు వుండరనే ఉద్దేశ్యంతో అక్రమంగా మట్టిని తరలిస్తున్నారని పలువురు పేర్కొంటున్నారు. మట్టి అక్రమ తరలింపుపై అధికారులకు ప్రజలు, రైతులు చెప్పినా పట్టించుకోవడంలేదనే విమర్శలు న్నాయి. మండల కేంద్రంలోని కరకముక్కల రహదారిలో శ్రీసత్యసాయి మంచినీటి చెరువు పంప్‌హౌస్ సమీపంలో గుంతకల్లు బ్రాంచ్ కెనాల్ మట్టిని ఆదివారం ఉదయం నుండి సాయంత్రం వరకు జెసిబి సాయంతో ట్రాక్టర్లలో మట్టిని యధేచ్ఛగా తరలించారు. అక్రమార్కులు కాలువ మట్టిని జెసిబిల సాయంతో పది రోజులుగా తవ్వకాలు చేపడుతున్నారు. ట్రాక్టర్లతో నూతన గృహాలు, వాణిజ్య సముదాయాల నిర్మాణాలకు విక్రయిస్తూ సొమ్ము చేసుకుంటున్నారు. నిత్యం రాత్రి 9 నుండి ఉదయం 5 గంటల వరకు వందలాది ట్రిప్పుల మట్టిని తరలిస్తున్నారు. అంతేకాకుండా రాత్రి సమయంలో ట్రాక్టర్లు అతివేగంగా వెళుతుండడంతో ఎలాంటి ప్రమాదం జరుగుతుందోనని ప్రజలు భయపడుతున్నారు. పోలీసులు, రెవెన్యూ, మైనింగ్ శాఖల అధికారులు ముడుపుల మాయలో పడి చూసిచూడనట్లు వ్యవహరిస్తున్నట్లు విమర్శలు వ్యక్తమవుతున్నాయి. ట్రాక్టర్‌కు 1500 రూపాయల చొప్పున విక్రయిస్తూ లక్షలు ఆర్జిస్తున్నారు. స్థానికుల సమాచారంతో మట్టి తరలిస్తున్న ట్రాక్టర్లను పట్టుకున్నా రాజకీయ నాయకులు, ఉన్నతాధికారుల ఒత్తిళ్లతో వదిలేస్తున్నట్లు ఆరోపణలు వినిపిస్తున్నాయి. కాలువ పరివాహక ప్రాంతంలో నిరంతరం పర్యవేక్షించాల్సిన ఇరిగేషన్ అధికారులు నిర క్ష్యంగా వ్యవహరిస్తున్నారు. భూమి చదును, మట్టి తరలింపు చేపట్టాలంటే రెవెన్యూ శాఖ అధికారుల అనుమతి తప్పనిసరి. కానీ వారు అటువైపు కన్నెత్తి కూడా చూడకపోవడంతో ఈ దంగా యధేచ్ఛగా సాగుతోంది. ప్రభుత్వ, ప్రైవేటు భూముల్లో మట్టి తరలింపునకు మైనింగ్‌శాఖ అనుమతి వుండాలి, కానీ అక్రమార్కులు అనుమతి లేకుండానే మట్టి తవ ్వకాలు చేపట్టి ప్రభుత్వ లక్ష్యానికి గండి కొడుతున్నారు. ఇప్పటికైనా మట్టి తవ్వకాలు ఆపేలా చర్యలు తీసుకోవాలని స్థానికులు కోరుతున్నారు.

## రైలు కిందపడి వ్యక్తి ఆత్మహత్య

గుత్తి, అక్టోబర్ 16 ప్రభాతవార్త



రైలుకిందపడి వ్యక్తి మృతి చెందిన దృశ్యం

గుతి రైల్వేజంక్షన్ సమీపంలో బసినేపల్లితాండా వద్ద పెండేకల్లు రైల్వేమార్గంలో గుర్తుతెలియని వ్యక్తి (30) రైలుకిందపడి ఆత్మహత్యకు పాల్పడ్డాడు. ఇతను ఏ ప్రాంతం వాడో తదితర వివరాలు తెలియరాలేదు. ఈ సంఘటనపై రైల్వే పోలీసులు కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నారు.

## భక్తులకు కనువిందు చేసిన బాలా త్రిపుర సుందరి దేవి

తాడిమర్రి, అక్టోబర్ 16 ప్రభాతవార్త



నవరాత్రి బ్రహ్మోత్సవాలలో భాగంగాసోమవారం తాడిమర్రి కన్యకా పరమేశ్వరి ఆలయంలో అమ్మవారిని బాలా త్రిపుర సుందరి దేవిగా అలంకరించారు. భక్తులకు కోరిన కోరికలు తీర్చే దేవతగా బాలా త్రిపుర సుందరిగా భక్తులు కొలుస్తారని ఆలయ అర్చకులు తెలిపారు. ఈ సందర్భంగా అమ్మవారికి పంచామృతాభిషేకం నిర్వహించి పలు రకాల పుష్పాలతో అలంకరించి, బాలా త్రిపుర సుందరి అష్టోత్తర శతనామావలి పటించారు. ఆర్యవైశ్య మహిళలు ఈ కార్యక్రమంలో పాల్గొని కుంకుమార్చన నిర్వహించారు. ఈ సందర్భంగా భక్తులకు ఫల పుష్పాలు, తీర్థప్రసాదాలు పంపిణీ చేశారు. భక్తులకు అన్నదాన కార్యక్రమాన్ని నిర్వహించారు. పలు గ్రామాల నుంచి ఆర్యవైశ్యులందరూ తరలి వచ్చి అమ్మవారికి పూలు, పళ్లు, టెంకాయ సమర్పించారు. ఈ కార్యక్రమంలో ఆర్యవైశ్య యువజన సంఘం, మహిళ మండలి సభ్యులు, కార్యనిర్వహకులు, రైస్ మిల్ ప్రసాద్, వి.నగేష్ తదితరులు పాల్గొన్నారు.

## ఫిట్స్ వచ్చి నీటిలో పడి మహిళ మృతి

అమరాపురం,అక్టోబర్ 16,ప్రభాతవార్త:



మృతదేహాన్ని పరిశీలిస్తున్న దృశ్యం

మండల పరిధిలో హేమావతి గ్రామంనికి చెందిన రుద్రమ్మ (30) అనే మహిళ గ్రామ సమీపంలోని చెరువులో బట్టలు ఉతకడానికి వెళ్లి ఫిట్స్ రావడంతో నీటిలో పడి మృతి చెందినట్లు గ్రామ ప్రజలు మరియు మృతిరాలు తల్లి,సర్పంచ్ తిప్పేస్వామి తెలిపారు.మృతురాలిని పావగడ తాలుకా సికె పేరం గ్రామానికి చెందిన హనుమంతు అనే వ్యక్తికి ఇచ్చి గత 15 సంవత్సరాల క్రితం పెళ్లి చేసినట్లు వారు పేర్కొన్నారు.మృతిరాలికి సంతానం లేకపోవడంతో పాటు తరుచుగా పక్షపాతం మరియు ఫిట్స్ రోగం రావడంతో ఆమె తల్లిదండ్రుల వద్ద హేమావతిలో ఉండేదని గతంలో వంట చేస్తుండగా పోయ్యిలో పడి కాళ్ళు చుతులు కూడా కాలిపోయి గాయాలైనట్లు వారు పేర్కొన్నారు.బట్టలు ఉతకడానికి తల్లికి చెప్పి వెళ్లిన రుద్రమ్మ ఎంతసేపటికి రాకపోవడంతో ఆమెకు ఫిట్స్ వచ్చి నీటిలో పడి మృతి చెందినట్లు గ్రామ ప్రజలు సమాచారం అందించడంతో స్థానిక సర్పంచ్ ద్వారా అమరాపురం ఎస్ఐ వెంకటేశ్వర్లకు ఫిర్యాదు చేయడంతో పోలీసులు సంఘటన స్థలానికి వచ్చి కేసు నమోదు చేసుకోని దర్యాప్తు చేస్తున్నట్లు తెలిపారు.ఇందులో ఎ ఎస్ఐ రామాంజనేయులు పాల్గొన్నారు.

## నార్సింపల్లిలో నేడు జగనన్న సురక్ష

తాడిమర్రి, అక్టోబర్ 17 ప్రభాతవార్త

మండలంలోని నార్సింపల్లి గ్రామంలో జగనన్న ఆరోగ్య సురక్ష కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నట్లు ఎంపిడిఓ విజయలక్ష్మి తెలిపారు. ఈ సందర్భంగా గ్రామలోని ఎంపియుపి పాఠశాల ఆవరణంలో ప్రజలకు వైద్య ఆరోగ్యశిభిరాన్ని నిర్వహించి వారికి అవసరమైనటువంటి మందులు కళ్ల అద్దాలు సరఫరా చేస్తామన్నారు. అలాగే ప్రభుత్వ అధికారులందరూ వస్తున్న దృష్ట్యా ప్రజలు తమసమస్యలను కూడా తెలపవచ్చునన్నారు.

# అందరికి వైద్యం సి.ఎం. సంకల్పం





సమావేశంలో మాట్లాడుతున్న వన్నూరుస్వామి, మాట్లాడుతున్న చంద్ర

డి.హిరేహాళ్ అక్టోబరు 16 ప్రభాతవార్త

అందరికి ఉచిత ఆరోగ్యం అందించి ఆరోగ్యవంతమైన సమాజాన్ని నిర్మించడం మన రాష్ట్రముఖ్యమంత్రి జగన్‌మోహన్‌రెడ్డి సంకల్పమని వైకాపా మండల కన్వీనర్ వన్నూరుస్వామి పిలుపునిచ్చారు. సోమవారం డి.హిరేహాళ్ మండలం పులకుర్తి ప్రాథమిక పాఠశాలలో ఎంపీడీఓ భాస్కర్‌బాబు జగనన్న ఆరోగ్య సురక్ష కార్యక్రమంను నిర్వహించారు. ఈ సందర్భంగా పాఠశాల ఆవరణలో జగనన్న ఆరోగ్య సురక్ష కార్యక్రమంలను పాఠశాల ఆవరణలో ఎంపీటీసీ శిలింగప్ప అధ్యక్షతన ఏర్పాటుచేసిన సమావేశంలో ఆయన పాల్గొని మాట్లాడుతూ మనసి.ఎం. ప్రజలకోసం ప్రవేశ పెట్టిన కార్యక్రమాల్లో జగనన్నఆరోగ్యసురక్ష ఎంతో విలవైనదిని ఆయన చెప్పారు. వైకాపా ప్రభుత్వం అనుక్షణం ప్రజల బాగోగులు, అభివృద్ధి లాంటి అంశాలను సమన్వయంచేస్తు పాలన సాగిస్తు అన్ని సామాజిక వర్గాల వారి అభిమానాన్ని చూరగొంటుంన్నారని ఆయన తెలిపారు. సామాన్యులు ఆర్థిక ఇబ్బందులతో మెరుగైన వైద్య చికిత్సలకు లక్షలాది రూపాయలు వెచ్చించి రుణగ్రస్తులై ఆర్థిక సమస్యల్లో కూరుకు పోరాదన్న ఆలోచనతో అందరికి ఉచిత వైద్యం అందించే కార్యక్రమానికి శ్రీకారం చట్టిన మన ముఖ్యమంత్రి జగన్‌మోహన్‌రెడ్డి, రాయదుర్గం ఎమ్మెల్యే, ప్రభుత్వవిప్ కాపు రామచంద్రారెడ్డి ని వచ్చే ఎన్నికల్లో మరోసారి దీవించాలని ఆయన కోరారు.

**ముందుచూపుతో సి.ఎం. చంద్ర :** ముఖ్యమంత్రి జగన్‌మోహన్‌రెడ్డి ముందుచూపుతో విద్య, వైద్యంకు పెద్దపీట వేశారని ఇది 20 ఏళ్ళ విజన్‌కు బాటలు వేశారని వైకాపా నాయకుడు పులకుర్తి చంద్ర కొనియాడారు. అర్హులైన పేదలందరి నాణ్యమైన విద్యను అందించేందుకు నాడు-నేడు తో పాఠశాల భవనాల రూపురేకలు మారాయని విద్యార్థులకు అన్ని సౌకర్యాలతో బంగారు భవిష్యత్తుకు బాటలు వేశారన్నారు. గ్రామీణ ప్రాంతాల్లో రోగులకు ఉచిత వైద్యం అందించి అందరిని ఆరోగ్య వంతులగా మార్చి ఆర్థిక ఇబ్బందులు తొలిగించేందుకు నేడు జగనన్న ఆరోగ్య సురక్ష కార్యక్రమంతో నైపుణ్యమైన ప్రత్యేక వైద్యులను సురక్ష వైద్య శిబిరాలకు పంపి పరీక్షలు చేయిసున్నారని తెలిపారు. పరీక్షల అనంతరం వ్యాధి నిర్ధారణ అనంతరం మెరుగైన వైద్యం అవసరమైతే అన్ని వైద్య సౌకర్యాలున్న ఆసుపత్రులకు తరలించి రోగులకు ఉచిత వైద్యం అందించే వెసులుబాటు మన సి.ఎం. కల్పించారని ఈ అవకాశాన్ని ప్రతి ఒక్కరు సద్వినియోగం చేసుకోవాలని రాబోవు ఎన్నికల్లో జగనన్న తో పాటు కాపు రామచంద్రారెడ్డిని ఆశీర్వదించాలన్నారు.



మాట్లాడుతున్న రాళ్ళ తిమ్మారెడ్డి

**వైద్యుల సలహాలు పాటించాలి...రాళ్ళ**

ఈ సమావేశంలో వైకాపా జిల్లా ఉపాధ్యక్షులు రాళ్ళల తిమ్మారెడ్డి జగనన్న ఆరోగ్య సురక్ష, వివిధ ప్రభుత్వ సంక్షేమ పథకాలు, అములు చేస్తున్న తీరు తదితర అంశాలను ప్రజలకు వివరించారు. పార్టీలకు, కుల, మతాలకు అతీతంగా ప్రజలు ఈ సురక్ష కార్యక్రమంలో పాల్గొని పరీక్షలు చేయించుకుని మీ ఆరోగ్యాన్ని సంరక్షించుకోవాలని వైద్యుల సలహామేరకు వ్యాధి నివారణకు మెరుగైన చికిత్సల కోసం పెద్దానుపత్రులకు వెళ్ళి చికిత్సలు చేయించుకోవాలన్నారు. ప్రజలు ఆరోగ్యంగా ఉన్నప్పుడే సమాజం ఆరోగ్యంగా ఉంటుందని దీంతో వ్యవస్థలన్ని సక్రమంగా ముందుకు సాగుతాయని అందరికి వైద్యం అందుబాటులోకి రావాలన్న ఆలోచనతోనే మన సి.ఎం. జగనన్న ఆరోగ్య సురక్ష కార్యక్రమం ప్రవేశ పెట్టారని ఆయన తెలిపారు. డి.హిరేహాళ్ పీహెచ్‌సీ వైద్యాధికారి శ్రవణ్‌కుమార్ మాట్లాడుతూ జగనన్న ఆరోగ్య సురక్ష శిబిరంలో వైద్యాధికారులు నజనీన్, జస్వంత్, ప్రత్యేక వైద్య నిపుణులు ఓంకారయ్య, ఉదయచంద్ర, కంటి నిపుణులు బాలభాస్కర్ పాల్గొన్నారని 339 మందికి వైద్య పరీక్షలు చేయడం జరిగిందన్నారు. ఈ కార్యక్రమంలో తహశిల్దారు ఈశ్వర్‌రెడ్డి, పాలనాధికారి బలరాంరావు, కార్యదర్శి కృష్ణయ్య, సర్పంచిలు శ్రీనివాసులురెడ్డి, మల్లికార్జున, మాజీ సర్పంచి శ్రీరంగారెడ్డి, వైకాపా నాయకులు నాగయ్య, సురేష్, హెచ్.కె.హనుమంతరెడ్డి, గన్నిగౌడ్, ఖాశింపీర, శివకుమార్, కాలవ తిమ్మారెడ్డి, పరందామరెడ్డి, జమ్మన్న, నాగ, పరమేష్, పంపాపతి, నాగరాజు, షేకన్న, వైద్య సిబ ఒబది ఎంపీహెచ్ఈఓ ఖాదర్, సూపర్‌వైజర్ జి.శాంతకుమారి, ఐసీడీఎస్ సూపర్‌వైజర్ నాగరత్న, సచివాలయ సిబ్బంది, ఎంఎల్‌హెచ్‌పీలు, ఆరోగ్య, అంగన్వాడి, ఆశ కార్యకర్తలు, వలంటీర్లు పాల్గొన్నారు.

## సంచార జాతులకు నిత్యవసర సరుకులు పంపిణీ



నిత్యవసర సరుకులను పంపిణీ చేస్తున్న దృశ్యం

కొత్తచెరువు, అక్టోబర్ 16, ప్రభాతవార్త

మండల కేంద్రమైన కొత్తచెరువులో నివాసముంటున్న సంచార జాతుల వారికి భగవాన్ సత్యసాయి బాబా భక్తురాలు, పోలాండ్ దేశానికి చెందిన క్రిష్టియానా అనే మహిళ సోమవారం నిత్యవసర సరులకును పంపిణీ చేశారు. కొత్తచెరువు సమీపంలోని గుడిసెల్లో నివాసముంటున్న వారికి దాదాపు 10 రకాల నిత్యవసర వస్తువులను అందించిన తన ధాతృత్వాన్ని చాటుకున్నారు. ఆమె యేడాదిలో ఒకటి రెండు సార్లు పుట్టపర్తికి విచ్చేసి ఇలాంటి సేవా కార్యక్రమాలు తనవవంతుగా చేస్తున్నట్లు తెలియజేసింది. ఈ క్రమంలోనే బాబా జయంతి వేడకలు సమీపిస్తున్న తరుణంలో బాబా స్పూర్తిగా నిత్యవసర సరుకులను పంపిణీ చేసినట్లు ఆమె తెలియజేసింది.

## పంచాయతీ కార్మికులకు నూతన వస్త్రాలు పంపిణీ

కొత్తచెరువు, అక్టోబర్ 16, ప్రభాతవార్త



పంచాయతీ కార్మికులకు నూతన వస్త్రాలను పంపిణీ చేస్తున్న దృశ్యం

కొత్తచెరువు మేజర్ పంచాయతీలో పనిచేస్తున్న పారిశుద్ధ్య కార్మికులకు దసర పండుగను పురస్కరించుకొని అనంతపురం సిరి ఆసుపత్రిలో పని చేస్తున్న డా.పి.వి.రాంప్రసాద్ సోమవారం పుట్టినరోజు సందర్భంగా పారిశుద్ధ్య కార్మికులకు నూతన వస్త్రాలను నాగరాజు, కమ్మపాళ్యం 11వ వార్డు మెంబర్ సాలమ్మగారి శివప్రసాద్‌ల ఆధ్వర్యంలో నూతనవస్త్రాలు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో పంచాయతీ సిబ్బంది పాల్గొన్నారు.

## రైల్వేబుకింగ్ కేంద్రంలో సర్వర్ మోరియింపు

**- నిరాశలో ప్రయాణికులు**

పుట్టపర్తిటౌన్, అక్టోబర్ 16, ప్రభాతవార్త

పుట్టపర్తి ఆర్‌టిసి బస్టాండ్‌లో దేశ విదేశీ భక్తుల సౌకర్యార్థం ఏర్పాటు చేసిన రైల్వే బుకింగ్ కౌంటర్ నందు సర్వర్ మోరియించడంతో గత 10 రోజులుగా కేంద్రానికి వచ్చే ప్రయాణికులు నిరాశతో వెనుదిరుగుతున్నారు. దసరా శరన్నవరాత్రుల సమయం కావడంతో పుట్టపర్తికి విచ్చేసే భక్తుల రద్దీ అధికంగా ఉంటోంది. దూర ప్రాంతాలకు వెళ్ళే విద్యార్థులు ప్రయాణికులు దేశ విదేశీ భక్తులు ఇక్కడ సేవలను సద్వినియోగం చేసుకునేవారు. ఈ క్రమంలో సర్వర్ మోరాఇంచడంతో ప్రయాణికులు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు. రాష్ట్ర విభజన జరిగిన ఏళ్ళు గడుస్తున్నా హైదరాబాద్ నుండే సర్వర్ కార్యకలాపాలు జరుగుతుండడంతో ఈ సమస్య నెలకొందని బుకింగ్ కేంద్రంలో పనిచేస్తున్న సిబ్బంది పేర్కొంటున్నట్లు తెలుస్తున్నది. ఇప్పటికైనా అధికారులు స్పందించి సమస్య పరిష్కరించాలని కోరుతున్నారు.




రైల్వే బుకింగ్ కౌంటర్ వద్ద ← ప్రయాణికులు

## ప్రత్యేకాలంకరణలో అమ్మవారు

డి.హిరేహాళ్ అక్టోబరు 16 ప్రభాతవార్త



ప్రత్యేకాలంకరణలో శ్రీరామలింగ చౌడేశ్వరీదేవి

మండల కేంద్రంలోని కాళమ్మవీధిలో వెలసిన శ్రీరామలింగ చౌడేశ్వరీదేవి అమ్మవారు నవరాత్రుల్లో భాగంగ సోమవారం ప్రత్యేకాలంకంరణలలో భక్తులకు దర్శనమిచ్చారు. వేకువ జామునే ఆలయ కమిటీ సభ్యులు వీరశేఖరప్ప తదితరుల ఆధ్వర్యంలో అర్చకులు అమ్మవారిని ప్రత్యేక నూతన పట్టువస్త్రాలు, పూలమాలలతో అలంకరించి పుష్పాభిషేకం, కుంకుమార్చన, మహామంగళారతి లాంటి ప్రత్యేక పూజలుచేశారు. భక్తులుఅమ్మవారిని దర్శించుకుని ప్రత్యేకపూజలు చేయించి మొక్కులు తీర్చుకుని తీర్థప్రసాదాలు స్వీకరించారు. నవరాత్రులను పురస్కరించుకుని అమ్మవారి ఆలయంలో కమిటీ సభ్యుల ఆధ్వర్యంలో పండితులచే దేవీ పురాణం చదివంఇచారు. నవరాత్రులు ముగిసేదాకా ప్రతి రోజు అమ్మవారిని ప్రత్యేకంగా అలంకరించనున్నట్లు కమిటీ సభ్యులు తెలిపారు. నవరాత్రులు ముగిసేదాకా భక్తులు అమ్మవారిని భక్తిశ్రద్ధలతో దర్శించుకుని పూజలు చేయించి మొక్కులు తీర్చుకోవాలని కమిటీ సభ్యులు తెలిపారు.

## సొమ్మొకరిది సోకు మరొకరిది...ఎంపీటీసీ

డి.హిరేహాళ్ అక్టోబరు 16 ప్రభాతవార్త



ఎంపీటీసీ మొండి మల్లికార్జున

ప్రజల సొమ్ముతో గౌరవవేతనం (జీతాలు) తీసుకుంటున్న వలంటీర్లు వైకాపా సమవేశంకు ఎలా వెళ్తారని డి.హిరేహాళ్ మండలం చెర్లోపల్లి ఎంపీటీసీ మొండి మల్లికార్జున ఆగ్రహం వ్యక్తం చేశారు. సోమవారం ఆయన 'ప్రభాతవార్త' తో మాట్లాడుతూ ఆదివారం డి.హిరేహాళ్ మండలంలోని హిర్దేహాళ్ వద్ద ఉన్న రాయదుర్గం ఎమ్మెల్యే కాపు రామచంద్రారెడ్డి వ్యవసాయ క్షేత్రంలో ఎమ్మెల్యే ఆధ్వర్యంలో జరిగిన జరిగిన పార్టీ వస్తృత స్థాయి సమావేశంలో పాల్గొన్నారన్నారు. ప్రజల డబ్బును జీతాలుగా తీసుకుంటున్న వలంటీర్లు ప్రజలకు సేవచేయాలి అయితే వైకాపా కార్యకర్తల సమావేశంలో పాల్గొని పార్టీ కార్యకలాపాల్లో ఎలా పాల్గొంటారని ఆయన ప్రశ్నించారు. వైకాపా సమావేశంకు హాజరైన వలంటీర్లపై మండల స్థాయి అధికారులు వచారణ జరిపి తక్షణ చర్యలు చేపట్టాలని ఆయన డిమాండ్ చేశారు.

## ఆటో అన్నలకు అండగా జగనన్న వాహనమిత్ర

బుక్కపట్నంరూరల్,అక్టోబర్ 16, ప్రబాతవార్త

నాడు ప్రజా సంకల్ప యాత్రతో పాదయాత్రగాకదిలి వచ్చి ఆరోజు ఆటో అన్నలకు అండగానున్నానని ఇచ్చిన మాటని నిలబెట్టుకుంటూ అధికారంలోకి వచ్చిన అనంతరం ఆటో డ్రైవర్లకు రూ.10 వేలు అందించి చేయూతగా నిలవడానికి వాహన మిత్రకు ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి శ్రీకారం చుట్టారని ఎంపిపి శ్రీధర్‌రెడ్డి, జడ్పిటిసి శ్రీలత గోవర్ధన్ రెడ్డిలు పేర్కొన్నారు. సోమవారం బుక్కపట్నం మండలం మారాల గ్రామ పంచాయతీలో వైఎస్ఆర్ వాహన మిత్ర కార్యక్రమంలో భాగంగా మారాల ఆటో యూనియన్ నాయకుల ఆధ్వర్యంలో ముఖ్యమంత్రిచిత్రపటానికి పాలాభిషేకం కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథులుగా ఎంపిపి, జడ్పిటిసిలతో పాటు మండల అగ్రిబోర్డు ఛైర్మన్ కె.వెంకటచౌదరి, తదితరులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా వక్తలు మాట్లాడుతూ, ఇంటింటికి నేరుగాసంక్షేమ పథకాలు అందిస్తున్న ముఖ్యమంత్రి వై.ఎస్.జగన్మోహన్ రెడ్డికి మనమందరం రుణపడి ఉంటామని, ప్రతి పేదవాడి ఇంటికి సంక్షేమ పథకాలు అందిస్తున్న ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డిని 2024 ఎన్నికల్లో మరో మారు ముఖ్యమంత్రిగా గెలిపించుకోవాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో వైస్ ఎంపిపి ఎ.ఆదినారాయణ, సింగిల్ విండో అధ్యక్షులు బి.రమణరెడ్డి, జెసిఎస్ కన్వీనర్ జగన్మోహన్ రెడ్డి, ఆటో యూనియన్ మెంబర్స్ సురేస్, హరినాయక్, చంద్ర, నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.



సమావేశంలో మాట్లాడుతున్న ఎంపిపి శ్రీధర్ రెడ్డి

03ATP16_03ATP16.qxd 16-10-2023 PM 11:04 Page 1



# తప్పుడు కేసులపై గళమెత్తుదాం.. జగన్ కుట్రలను ఎండగడుదాం

## - 'బాబుతో నేను' కార్యక్రమంలో టిడిపి రాష్ట్ర కార్యదర్శి వెంకటశివుడుయాదవ్

పామిడి, అక్టోబర్ 16 ప్రభాతవార్త

రాజకీయ కక్షతో చంద్రబాబుపై పెట్టిన కేసును ఖండిస్తూ తప్పుడు కేసులపై గళమెత్తుతూ జగన్మోహన్‌రెడ్డి కుట్రలను ఎండగడుదామని టిడిపి రాష్ట్ర కార్యదర్శి వెంకటశివుడుయాదవ్ పిలుపునిచ్చారు. పట్టణంలోని 5వ వార్డులో సోమవారం నిర్వహించిన 'బాబుతో నేను' కార్యక్రమానికి గుత్తి మార్కెట్‌యార్డ్ మాజీ ఛైర్మెన్ కత్రిమల ప్రభాకర్‌చౌదరి, మాజీ ఎంపీటీసీ సభ్యులు జింకల సంజీవ్‌కుమార్‌తో కలిసి టిడిపి రాష్ట్ర కార్యదర్శి వెంకటశివుడుయాదవ్ హాజరయ్యారు.

ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ నేపు ణ్య శిక్షణా కేంద్రాలతో నిరుద్యోగ యువతకు ఉద్యోగాలు కల్పించటం నేర మా.. ప్రజాభ్యున్నతికి అహర్ని శలు శ్రమించటం తప్పా.. సమస్యల కోసం రోడ్డెక్కటం, అవినీతి వైసీపీ ప్రభుత్వాన్ని ప్రశ్నించటం పాపమా.. చంద్రబా బును ఎందుకు అరెస్టు చేశారో ముఖ్య మంత్రి జగన్మోన్‌రెడ్డి సమాదానం చెప్పాలని డిమాండ్ చేశారు. ప్రజాస్వామ్యాన్ని కాపాడుకునేందుకు సైకో జగ న్మోహన్‌రెడ్డి ప్రభు త్వాన్ని ప్రశ్నిద్దామని కోరారు. నియం తలా వ్యవ హరి స్తున్న జగన్మోహన్‌రెడ్డి ప్రభు త్వానికి చరమగీతం పాడుతూ రాష్ట్రాభివృద్ధి ప్రజా సంక్షేమమే లక్ష్యంగా అలుపెరుగని పోరాటం చేస్తున్న చంద్ర బాబుకు అండ గా ఉంటూ ఆయనను మరోసారి ముఖ్య మంత్రిని చేద్దామని వెంకట శివుడుయాదవ్ ప్రజలను అభ్యర్థించారు. ఈకార్యక్రమం లో టిడిపి నాయకులు సుంక న్న, పెద్దిరెడ్డి, తిమ్మప్ప, శ్రీనివాసులు, రంగస్వామి, సునీల్, సుంకప్ప, సునీ ల్, ఆచారి, మహేశ్వర్‌రెడ్డి, రాము, అరుణ్, రాజు, లక్ష్మినారా యణ, ఓబుళయ్య, హరి, మహేష్, సుబ్బారెడ్డి, రామకృష్ణ తదితరులు పాల్గొన్నారు.



.చంద్రబాబుకు అండగా నిలువాలని అభ్యర్థిస్తున్న వెంకట-శివుడుయాదవ్

# కలెక్టర్ ఆదేశాలు బేఖాతర్

## ఇప్పటీకే ఆర్ఐ,సీనియర్,జూనియర్ అసిస్టెంట్ పోస్టులు ఖాళీగా ఉండంతో కార్యాలయంలో పని ఒత్తిడి వలన అధికారులు సతమతం - అర్బన్,రూరల్‌లకు తహశీల్దార్‌ను కేటాయించి 20రోజులైన బాధ్యతలు చేపట్టని అధికారులు

అనంతపురం రూరల్, అక్టోబర్ 16 ప్రభాతవార్త:

ఉమ్మడీ అనంత జిల్లాలో అతిపెద్ద మండలం అనంత రూరల్ మండల తహశీల్దార్ కార్యాలయం అటు అర్బన్‌లో 50 డివిజన్‌లు,ఇటు రూరల్‌లో 26 గ్రామ పంచాయితీలు ఉండి వీటీ అన్నీటీకి కలిపి ఒకటే తహశీల్దార్ కార్యాలయం ఉండడంతో రాష్ట్ర ప్రభుత్వం అనంత రూరల్ మండల తహశీల్దార్ కార్యాలయంను రెండుగా విభజిస్తు జీఓ విడుదల చేసి దాదాపుగా నెలలు గడుస్తున్న జిల్లా అధికారులు మాత్రం ఇంత వరకు మండలంను రెండుగా విభజనకు సంబంధించి కార్యాలయాలను ఏర్పాటు చేయక పోవటంతో ఉన్న తహశీల్దార్ ప్రోటోకాల్స్ కు,ఇతర కార్యక్రమాలలో బిజీగా ఉండడంతో కార్యాలయంలో అనేక సమస్యలు పరిష్కరం కాక రైతులు, ప్రజలు కార్యాలయం చూట్టు తిరగడం జరుగుతుంది.వీటీ వలన కార్యాల యంలో పనిచేసే అధికారులు ఒత్తిడికి లోనై తీవ్ర సతమతానికి గురికావడం జరుగుతున్న జిల్లా అధికారులు మాత్రం ఏమి పట్టానట్లు వ్యవహరించడంలో అంతర్యంఏమిటో తేలిడంలేదని పలువురు వాపోవడం జరుగుతుంది.ఇప్పటీకే కార్యాలయంలో ఆర్ఐ,సీనియర్,జూనియర్ అసిస్టెంట్‌లు లేక,సిబ్బంది కోరత ఉన్న వాటీని పూర్తి చేయడంతోను జిల్లా అధికారులు ఇంత వరకు చోరవ తీసుకోలేదు.అధికారుల కోరతతో కార్యాలయంకు వచ్చే రైతులు,ప్రజల ప్రజల సమస్యలు తీరక ఎక్కడికి అక్కడే ఉండిపోతుండంతో జిల్లా కలెక్టర్ ఎం. గౌతమి అర్బన్,రూరల్ తహశీల్దార్ కార్యాలయాలకు తహశీల్దార్‌ను కేటాయిస్తు సెప్టెంబర్ 28న ఉత్తర్వులు జారి చేస్తు ఆదేశాలు ఇచ్చారు.కలెక్టర్ ఆదేశాలు ఇచ్చి దాదాపుగా 20 రోజులు అయిన నూతన తహశీల్దార్‌లు కలెక్ట ర్ ఆదేశాలను బేఖాతార్ చేస్తు ఇంత వరకు వారు భాత్యతలు చేట్టాలేదు.వారు ఇంత నూతన తహశీల్దార్లు భాద్యలు చేపట్టాతార లేదని అటు అధికారులు, కార్యాలయ సిబ్బంది,ప్రజలు ఎదురుచూడడం జరుగుతుంది.అర్బన్‌కు కేటా యించిన తహశీల్దార్,రూరల్‌కు కేటాయించిన తహశీల్దార్ భాద్యతలు చేపట్టీతే అటు అధికారులకు ఒత్తిడి తగ్గి ప్రజల సమస్యలు పరిష్కరానికి సులుగా ఉంటుందని పలువురు కార్యాలయంకు వచ్చే వారు గుసగుస లాడుకోవడం జరుగుతుంది.



అనంత తహశీల్దార్ కార్యాలయం

# రాష్ట్రంలో సిబిఎస్ఈ విధానంలో అన్ని తరగతుల పరీక్షలు పెట్టాలి

## - వచ్చే విద్యా సంవత్సరం 10వ తరగతి పరీక్షల విధానాన్ని కూడా సిబిఎస్ఈలోకి మార్చాలి

## - నవ్యాంధ్ర టీచర్స్ అసోషియేషన్ నేతలు

అనంతపురం న్యూటౌన్, అక్టోబర్ 16 ప్రభాతవార్త

రాష్ట్రంలో 6వ తరగతి నుంచి 9వ తరగతి వరకు అన్ని తరగతులకు సిబిఎస్ఈ సిలబస్‌ను అమలు చేస్తున్నందున పరీక్షలు కూడా సిబిఎస్ఈ విధానంలోనే పెట్టాలని 20 శాతం మార్కులు ఇంటర్నల్ మార్కులు గానూ 80 శాతం మార్కులకు పరీక్షలు జరిగేలా, ఆబ్జెక్టివ్ విధానంలో 30 శాతం ప్రశ్నలు ఉండేలా పూర్తిస్థాయిలో సిబిఎస్ఈ విధానంలోకి మార్చాలని నవ్యాంధ్ర టీచర్ ్స అసోషియేషన్ అధ్యక్షతన కార్యదర్శులు కరణం హరికృష్ణ, మాగంటి శ్రీనివాస రావులు ప్రభుత్వాన్ని ప్రకటనలో కోరారు. రాష్ట్రంలో సిలబస్ సిబిఎస్ఈలోనూ పరీక్ష విధానం రాష్ట్రస్థాయిలోనూ ఉండటం వలన విద్యార్థులు, ఉపాధ్యాయులు గందరగోళానికి గురవుతున్నారని, సిలబస్‌ను అనుగుణంగా పరీక్ష పేపర్‌ను తయారు చేసేలా సిబిఎస్‌సి విధానాన్ని అన్ని పాటశాలలో అమలు చేస్తే ఏకరీతిగా ఉంటుందని విజ్ఞప్తి చేశారు. వచ్చే విద్యా సంవత్స రం 10వ తరగతి సిలబస్ కూడా సిబిఎస్‌సి తరహాలో మారుస్తున్నందున 10వ తరగతి పరీక్ష పేపర్లను కూడా పూర్తి స్థాయిలో సిబిఎస్‌సి విధానంలోకి మార్చాలని తద్వారా విద్యార్థులకు వేలు జరు గుతుందని, గందరగోళానికి అవకాశం లేకుండా ఉంటుందని కోరారు.

## అభివృద్ధి బాటలో శింగనమల నియోజకవర్గం

బుక్కరాయసముద్రం, అక్టోబర్ 16 ప్రభాతవార్త

శింగనమల నియోజకవర్గం అభివృద్ధిబాటలో నడుస్తుందని వైసీపీ ఎస్సీ సెల్ మండల కన్వీనర్ వరికూటి కాటమయ్య అన్నారు.సోమవారం బుక్కరాయ సముద్రం మండల కేంద్రంలోని జడ్పిటీసీ చాంబర్ నందు విలేకర్ల సమావేశం నిర్వహించారు.ఈ సందర్బంగ వారు మాట్లడుతు శింగనమల నియోజకవర్గం లోనిశింగనమల, బుక్కరాయసముద్రం, నార్పల,గార్లదిన్నె, పుట్లూరు,యల్లనూరు మండలాల్లో ఎమ్మెల్యే జొన్నలగడ్డ పద్మావతి చేసిన అభివృద్ధి పనులు కళ్ళకు కనపడుతు న్నాయి.శింగనమల చెర్వు లోకలైజేషన్, గ్రామాలకు తాగునీరు, రోడ్లు,నాడు నేడు కింద పాఠశాలల అభివృద్ధి, నవరత్నాల్లో భాగంగా అర్హులైన వారికి పథకాలను ఇంటింటికి చేర్చడం, జగనన్న కాలనీలు ఏర్పాటుచేసి వారికి గృహనిర్మాణాలు ఏర్పాటు చేయడం, ఎస్సీ, ఎస్టీ,బీసీ మైనార్టీల సంఘాలకు అండగా నిలిచి వారి సమస్యలను పరిష్కరించడంలో వారికి అదిక ప్రాధాన్య త ఇవ్వడం వంటి కార్యక్రమాలు జరుగుచున్నాయి.ఈ కార్యక్రమంలో వారి తోపాటు రాచేపల్లి నాగభూషణ, నీలకంఠ, యువజన శ్రామిక సంఘం అధ్యక్షులు నాగభూషణం,ఎమ్మార్పీఎస్ నాయకులు హరి,నీలాంపల్లి పుల్లారెడ్డి తదితిరులు పాల్గొన్నారు.



మాట్లడుతున్న వరికూటి కాటమయ్య

## ప్రతి పేదవారికి వైద్యసేవలు అందాలి ఎంపీపీ సునీత

బుక్కరాయసముద్రం, అక్టోబర్ 16 ప్రభాతవార్త

రాష్ట్ర ముఖ్యమంత్రి వైయస్ జగన్‌మోహన్‌రెడ్డి ప్రతి పేదవారికి విద్యా,వైద్యం తోపాటు మౌళి కవసతులు తోపాటు ప్రతి పేదవారికి వైద్యసేవలు అందాలని ఉద్ద్యేశ్యంతోనే జగనన్న ఆరోగ్య సురక్ష కార్యక్రమం ప్రవేశపెట్టారని ఎంపీపీ సునీత అన్నారు. సోమవారం బుక్కరాయసముద్రం మండల పరిదిలోని రెడ్డిపల్లి 1వ సచివాలయం పరిదిలో జగనన్న ఆరోగ్య సురక్ష కార్యక్రమం చేపట్టారు.ఈ సందర్బంగ ఎంపీపీ మాట్లడుతు జగనన్న ఏదైతే పాదయాత్రలో ప్రజలకష్టాలను తెలుసు కొని అదికారంలోకి వచ్చిన తరువాత ఇచ్చిన ప్రతి హామిని ప్రతి వాగ్దానాన్ని తూచా తప్పక అమలుచేశారన్నారు.పేదలకు అందుబాలో ఉండేలా గ్రామ సచివాలయం పరిదిలో జగనన్న ఆరోగ్య సురక్ష కార్యక్రమాలను ఏర్పాటుచే శారు.ఈ కార్యక్రమంలో లక్షలాది కుటుంబాలు వైద్యసేవలను అందుకు న్నారు.ఈ కార్యక్రమంలో వారితోపాటు గ్రామ సర్పంచు నరసమ్మ,ఉప సర్పంచు అరుణ, వైద్యాదికారి స్వాతిలక్ష్మి,ఐఓఆర్‌డి దామోదరమ్మ, సచివాలయం సిబ్బంది,వైద్యసిబ్బంది తదితిరులు పాల్గొన్నారు.



మాట్లడుతున్న ఎంపీపీ సునీత

## సిపిఐ ఆద్వర్యంలో కరపత్రం విడుదల

బుక్కరాయసముద్రం, అక్టోబర్ 16 ప్రభాతవార్త

సీపీఐ ఆధ్వర్యంలో బుక్కరాయసముద్రం మండల కార్యదర్శి మల్రిస్వామి, వ్యవసాయ కార్మిక సంఘం నియోజక వర్గం కార్యదర్శి శ్రీనివాసులు, కార్మిక సంఘం మండల కార్యదర్శి తిరుపతయ్య ఆధ్వర్యంలో సోమవారం కరపత్రంను విడుదల చేశారు. ఈ సందర్బంగ వారు మాటాడుతు భారత కమ్యూనిస్టు పార్టీ సీపీఐ అనుబంధ సంఘం ఆంధ్రప్రదేశ్ వ్యవసాయకార్మిక సంఘం ఆధ్వర్యంలో రాష్ట్ర కరువు పరిస్థితులను అధిగమించేందుకు వలసల నివారణ ఉపాధి పనులు తక్షణం ప్రారంభించాలని ఈ నెల 17న అనంతపురం నగరంలోని సంగమేష్ ఫంక్షన్ హాల్‌లో జరుగు రాష్ట్ర సదస్సుకు బుక్కరాయసముద్రం మండలంలోని వ్యవసాయకూలీలు పెద్దఎత్తున తరలివచ్చి సమావేశంను విజయవంతంచేయాలని పిలుపునిచ్చారు.



కరపత్రంను విడుదల చేస్తున్న సీపీఐ నాయకులు

### ఐఇఆర్‌పికి ఎంపికైన అభ్యర్థులు సర్టిఫికెట్స్‌తో హాజరు కండి

అనంతపురం న్యూటౌన్, అక్టోబర్ 16 ప్రభాతవార్త

ఉమ్మడి అనంతపురం జిల్లా సమగ్ర శిక్ష కార్యాలయం సహిత విద్య విభాగంలో ఐఇఆర్‌పి(ఎంఆర్/హెచ్ఐ-6) పోస్టుకు దరఖాస్తు చేసుకుని అభ్యంతరాలు నివృత్తి తర్వాత 1:3 నిష్పత్తిలో ఎంపిక కాబడిన అభ్యర్థులకు నైపుణ్య పరీక్ష ఇంటర్వ్యూలు జాయింట్‌కలెక్టరు, అనంతపురం వారి ఆధ్వ ర్యంలో నిర్వహించబడును. కావున సదరు అభ్యర్థులందరూ ఈ నెల 17న ఉదయం 9 గంటలకు సమగ్ర శిక్ష అనంతపురంలో సంబంధిత సర్టిఫికెట్స్‌తో హాజరు కావలసినదిగా జిల్లా విద్యాశాఖాధికారి, ఎక్స్ అఫిషియో ప్రాజెక్టు కోఆర్డినేటర్‌సమగ్రశిక్ష అనంతపురం వారు తెలియజేశారు.

## బాల్య వివాహాలు నివారించడంలో ప్రతి ఒక్కరికీ బాధ్యత ఉంది - ఏపిఎం నారాయణస్వామి

శింగనమల, అక్టోబర్ 16 ప్రభాతవార్త

బాల్య వివాహాలను నిరోధించడంలో ప్రతి ఒక్కరికీ బాధ్యత ఉందని ఏపిఎం నారాయణ స్వామి పేర్కొన్నారు. సోమవారం మండలకేంద్రంలోని విజయలక్ష్మి మండల సమాఖ్యలో బాల్య వివాహ రహిత భారతదేశం అనే నినాదంతో అన్ని గ్రామ సం ఘా లతో బాల్య వివాహాల చట్ట ం్పై, బాల్య వివాహాలపై అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. బాల్య వివాహాలను ఆపుదాం, బాల్యా న్ని రక్షిద్దాం అన్నారు. బాల్య వివాహాల గురించి విషయం తెలియగానే పెళ్లికు మార్తె, పెళ్లికొడుకుకు బాల్య వివాహం వల్ల జరిగే నష్టాలను, జరిగే అనర్థాలను తెలిజే యాలన్నారు. మొండిగా వివాహం చేసేందుకు ముందు కెళ్లిన వారిపై చట్టప్ర కారం కఠిన చర్యలుతీసుకుంటామని ఆయన అన్నారు. ఈ కార్యక్రమంలో సిసిలు, ఏజిఎం శ్రీనిధి, విఒలు, అన్ని గ్రామాలలో ఈ కార్యక్రమాన్ని నిర్వహించినట్లు ఆయన పేర్కొన్నారు.



మాట్లాడుతున్న ఏపిఎం నారాయణస్వామి

# 304వ రోజుకు చేరిన కుడితిని భూరైతుల పోరాటం

బళ్లారి, అక్టోబర్16, ప్రభా తవార్త ; ఉక్కు ఫ్యాక్టరీల స్థాప నకు గానూ రైతులు భూములు అందజేసి సుమా రు సంవత్స రాలు గడిచినా తమకు న్యాయం లభిం చడంలేదని కుడితిని, హరిగిన దోణి, జానెకుంట, కొళగల్లు, ఎర్రంగళి, సిద్ద మ్మన్న హళ్లి, వేణివీరాపుర గ్రామా లకు చెందిన వందలాది మంది రైతులు, వివిధ కన్నడ ప‌ర సంఘాల కార్యకర్తలు జరుపుతున్న నిరవధిక ధర్నా ప్రదర్శన 304వ రోజుకు చేరుకుంది. నమ్మ కర్ణాటక రక్షణ వేదిక యువసైన్య అధ్యక్షుడు సంపత్‌కుమార్ మాట్లాడుతూ తమకు మభ్యపెట్టి భారీ పరిశ్రమలు ఈ భూముల్లో వస్తాయని, మీ కుటుంబ సభ్యులకు వాటిల్లో ఉద్యోగ అవకాశాలు లభిస్తాయని నమ్మించి తక్కువ ధరతో కొనుగోలు చేసి వంచనకు గురి చేశారని, అయితే ఇప్పటివరకు ఒక్క పరిశ్రమ కూడా ఏర్పాటు కాలేదని, రైతులు ఇచ్చిన భూములను తిరిగి రైతులకు అప్పగించాల్సిన ప్రభుత్వం సదరు భూముల్ని చిన్నపాటి ఫ్యాక్టరీలకు, పరిశ్రమలకు ఇచ్చేం దుకు ప్రయత్నం చేస్తున్నదని ఆరోపించారు. అటు రైతులకు న్యాయ యుత పరిహారం దక్కక వారి పిల్లలకు ఉపాధి లభించక తీవ్ర సంకష్టంలో కొట్టుమి ట్టాడుతున్నారని పేర్కొన్నారు. రాష్ట్ర ప్రభుత్వం తక్షణమే రైతుల భూముల్ని వారికి వాపసు ఇవ్వాలని డిమాండ్ చేశారు. ప్రభుత్వం త్వరగా స్పందించక పోతే ఆమరణ నిరాహారదీక్ష జరుపుతామని హెచ్చరించారు. ఈ సందర్భంలో నిరవధిక పోరాటంలో పాల్గొన్న జంగ్లీసాబ్, చంద్రారెడ్డి, పక్కీ రప్ప, అంజినప్ప, కనకప్ప, గోపాల్, పాండు, నారాయణ ప్ప, దొడ్డబసప్ప, బళ్లారి శంకరప్ప, ఎం.వీరేష్‌గౌడ, యల్లప్ప, హులిగమ్మ, నింగమ్మదేవి, నీల మ్మ, గంగమ్మ, సక్రమ్మ తదితర వందలాది మంది రైతులు పాల్గొన్నారు.



కుడితినిలో పోరాటం జరుపుతున్న రైతులు

# స్మశానాన్ని శుభ్రం చేయిస్తున్న స్థానికులు

శింగనమల, అక్టోబర్ 16 ప్రభాతవార్త

మండలకేంద్రంలోని బిసి కాలనీలోని స్మశాన వాటికను స్థానికులు జెసిబితో సోమవారం దగ్గరుండి శుభ్రం చేయించారు. గత కొద్ది రోజులుగా స్మశానంలో ముళ్లకంప చెట్లు విపరీతంగా పెరిగి పోవడంతో ఎవరైనామరణిస్తే పూడ్చడానికి కూడా ప్రజలు ఇబ్బంది పడుతుం డటంతో స్థానికులు జెసిబితో దగ్గరుండి ముళ్ల పొదలను క్లీన్ చేయించారు. ఈ కార్యక్రమంలో బోయ సత్యనారాయణ, కురాకు రాముడు, బోయ లక్ష్మన్న తదితరులు పాల్గొన్నారు.



జెసిబితో స్మశానాన్ని శుభ్రం చేస్తున్న దృశ్యం

## ఏపియూడబ్ల్యూజె జిల్లా కార్యవర్గ సభ్యులు మల్లేష్‌కు సన్మానం

అనంతపురం న్యూటౌన్, అక్టోబర్ 16 ప్రభాతవార్త

ఆంధ్రప్రదేశ్ యూనియన్ ఆఫ్ వర్కింగ్ జర్నలిస్టు (ఎపియు డబ్ల్యూజె) జిల్లా కార్యవర్గ సభ్యులుగా ఎన్నికైన అనంతపురం వార్త రిపోర్టర్ బి.మల్లేష్‌ని పెద్ద వడుగూరు ఎంఈఓ-2 గురుప్ర సాద్ ఆధ్వర్యంలో సోమవారం నగరంలో జిల్లా విద్యాశాఖ కార్యా లయం ప్రాంగణంలో అనంతపురం డిప్యూటీ డీఈఓ పద్మప్రియ, ఎంఈఓలు తారా చంద్రనాయక్, లింగానాయక్, వెంకటస్వామి, ఓబులపతి, రామచంద్ర, రామాంజినేఉలు, బాబు, కుళ్లాయప్ప, హరికృష్ణ, టీచర్ దేగావత్ రవీంద్ర నాయక్, విద్యాశాఖ మినిస్ట్రీయల్ ఉద్యోగులు కలసి ఘనంగా సన్మానించడం జరిగింది.



ఏపియూడబ్ల్యూజె జిల్లా కార్యవర్గ సభ్యులు మల్లేష్‌ను సన్మానిస్తున్న దృశ్యం

## పర్యవరణ అనుకూల వస్తువులను వినియోగించుకున్న కియా

అనంతపురం కల్చరల్, అక్టోబర్ 16 ప్రభాతవార్త

కియా తమ ఈవి3, ఈవి4 కాన్సెప్ట్ వాహనాల ఇంటీరియర్స్ వాటిని రూపొందించడానికి ఉపయోగించే పర్యావరణ అనుకూల పదార్థాల వివరాలను ఆవిష్కరించింది. కియా కానె ్సప్ట్ ఈవి3లోపలి భాగాన్ని రూపొందించే టప్పుడు, కియా సిఎంఎఫ్ (రంగు, మెటీరియల్స్, ముగింపు) డిజైన్ బృందం క్యాబిన్ అంతటా కాంతి, పారదర్శకత యొక్క వాంఛనీయ వినియోగంతో గాలి మూలకం నుంచి ప్రేరణపొందింది. కియా కాన్సెప్ట్ ఈవి 4 మాదిరి గానే, కియా సిఎంఎఫ్ బృందం కూడా వాహనాల పర్యావరణ ప్రభావాన్ని తగ్గించే, ఎక్కువ డిజైన్ స్వేచ్ఛను అందించే పదార్థాల శ్రేణిని ఉపయోగించుకుంది. వైసిలియంను ఉపయోగించడం వల్ల ప్రకృతిలో మనం చూసే ప్రక్రియలను అనుసరించడానికి, మరింత స్థిరమైన పరిష్కారాలను రూపొందించడానికి దాన్ని ఉపయోగించుకోవడానకి వీలు కల్పిస్తుంది. మైసి లియం యొక్క ఉపయోగం ఇంకాచాలా ప్రారంభ దశలో ఉందని సంస్థ ప్రతినిధులు తెలిపారు. కియా యొక్క సస్టైనబులిటీ స్ట్రాటజీలో భాగంగా, మేము మెటీరియల్ అభివృద్ధిని వేగవంతం చేయడానికి భాగస్వాములతో కలిసి పని చేస్తున్నామన్నారు. కాన్సెప్ట్ ఈవి4 క్యాబిన్ రూపొందించడానికి, కియా సీఎంఎఫ్ బృందం భూమి నుంచి ప్రేరణ పొందింది. కాన్సెప్ట్ ఈవి4 క్యాబిన్‌కు పూర్తిప్రత్యేకత, అసాధారణమైన నాణ్యతతో కూడిన వాతావర ణాన్ని అందించాలని నిర్ణయించుకున్న కియా, చేతితో ఫాబ్రిక్ స్ట్రిప్ట్ ్ఎ అల్లింది.

## కేంద్ర గ్రంథాలయాన్ని సందర్శించిన విద్యార్థులు

అనంతపురం న్యూటౌన్, అక్టోబర్ 16 ప్రభాతవార్త

అనంతపురంలో దసరా సెలవులు రెండవ రోజు సందర్బంగా ఆర్‌డిటి హై స్కూల్-బుక్క రాయసముద్రం విద్యార్థిని -విద్యార్థులు, 75 మంది కేంద్ర గ్రంథాలయంను సందర్శించారు. ఈ సందర్బంగా గ్రంథాలయ సం స్థ అద్యక్షులు ఎల్ఎం ఉమా మోహన్‌రెడ్డి మాట్లాడు విద్యా ర్థులు గ్రంథ్యాలయాలకు వచ్చి పుస్తకాలు చదివి పట్టణశక్తిని పెంపొం దించు కోవాలన్నారు. గ్రంథా లయంలో విద్యార్థు లకు ఆటలు, పాటలు, పుస్తక పఠనం, పుస్తక సమీక్షలు వంటి కార్యక్ర మాలు నిర్వహించడం జరుగు తుందని తల్లిదండ్రులు విద్యార్థులు గ్రంథాలయాలకు వచ్చేలా చూడాలని ఈ సందర్బంగా కోరారు. ఈ కార్యక్రమంలో మాజీ గ్రంథాలయ సంస్థ అధ్యక్షులు ఎల్ఎం. మోహన్‌రెడ్డి, ఉప గ్రంథాలయ అధికారి వి.సుబ్బరత్నమ్మ, ఉపా ధ్యాయులు, ఇంతియాజ్ అహ్మద్, బాషా, కావేరి, శిరీష, ఉజ్జినేశ్వరి, గ్రంథాలయ పాఠకులు, విద్యార్థులు పాల్గొన్నారు.



కేంద్ర గ్రంథాలయాన్ని సందర్శిస్తున్న విద్యార్థులు

## లక్ష్య సాధనలో మేనేజర్ల కృషి అభినందనీయం

అనంతపురం ఓల్ ్డటౌన్, అక్టోబర్ 16 ప్రభాతవార్త

ఏడిసిసి బ్యాంకు వ్యాపార కార్యకాలాపాల 1800 కోట్లు సాధించడంలో బ్యాంకు మేనేజర్ల కృషి అభినందనీయమని ఏడిసిసి బ్యాంకు ఛైర్‌పర్సన్ ఎం.లిఖిత అన్నారు. సోమవారం అనంతపురం నగరంలోని బ్యాంకు ప్రధాన కార్యాలయంలో ఉమ్మడి అనంతపురం జిల్లాలోని 28 శాఖల బ్రాంచ్ మేనేజర్లతో సమీక్ష సమావేశాన్ని నిర్వహించారు. ఈ సమీక్షా సమావేశానికి హాజరైన ఆమె మాట్లాడుతూ అనంతపురం జిల్లా సహకార కేంద్ర బ్యాంకును ఆర్‌బిఐ వారు బలహీన బ్యాంకు బాబితా నుండి తొలగించారని ఇందుకు ప్రతి ఒక్క సిబ్బంది బాధ్యతాయుతంగా పనిచేశారని ఆమె పేర్కొన్నారు. ఇదే ఉత్సా హంతో డిసెంబర్ 31 నాటికి వ్యాపార లావాదేవీలు 2 వేల కోట్లకు చేరుకోవాలని సూచించారు. ఈ సందర్భంగా సిబ్బందితో కలిసి కేక్ కట్ చేసి సంబరాలు చేసుకున్నారు. బ్యాంకు పాలకవర్గ సహాయ సహకారాల వల్ల లక్ష్యాలను చేరుకోగలిగామని బ్యాంకు సిఇఒ ఎవి రాంప్రసాద్ పేర్కొన్నారు. త్వరలో ఈ స్టాంపింగ్ ఈ ఆఫీస్ సౌకర్యాలను కల్పిస్తున్నామని ఆయన తెలిపారు. ఈ కార్య క్రమంలో బ్యాంకు జిఎం సురేఖారాణి, డిజిఎం సుఖదేవ బాబు, రవికుమార్, నాబార్డ్ డిడిఎం అనూరాధ, తదితరులు పాల్గొన్నారు.



కేక్ కట్ చేస్తున్న దృశ్యం

# సండూరులో జనతాదర్శన్

## 153 ప్రజా ఫిర్యాదుల స్వీకరణ



సండూరులో జనతాదర్శన్ కార్యక్రమంలో ప్రజల నుంచి ఫిర్యాదులు స్వీకరించి పరిష్కరిస్తున్న ఎమ్మెల్యే ఇ.తుకారామ్

బళ్లారి, అక్టోబర్16, ప్రభాతవార్త ; ముఖ్యమంత్రి మార్గదర్శకం మేరకు ప్రజల ముంగిట ప్రభుత్వ పాలన కార్యకలాపాలను ప్రజల ముంగిట తీసుకెళ్లే ఉద్దేశ్యంతో సార్వజనికుల సమస్యలను అక్కడికక్కడే పరిష్కరించే దిశలో తాలూకాస్థాయిలో జనతా దర్శన్ కార్యక్రమాన్ని జిల్లా యంత్రాంగం సోమవారం సండూరులో నిర్వహించింది. తాలూకా యంత్రాంగం సంయుక్తాధ్వర్యంలో సండూరు పీయూ కాలేజీ ఏపీఎంసీ ఆవరణలో సోమవా రం నాడు తాలూకా స్థాయి జనతాదర్శన్ కార్యక్రమం జరుగగా, స్థానిక ఎమ్మె ల్యే ఇ.తుకారామ్ శ్రీకారం చుట్టారు. ఈ సందర ్భంగా మాట్లాడిన ఆయన ప్రజలు తమ సమస్యలు ఏమైనా ఉంటే తాలూకాస్థాయిలో జరిగే జనతా దర్శన్‌లో పాల్గొని అర్జీలు ఇవ్వడం ద్వారా సంబంధిత శాఖ అధికారుల నుంచి ఫిర్యా దుల పరిష్కారానికి అవకాశం ఉంటుందని, వీలువెంబడి సమస్యను పరిష్క రించుకోవచ్చునని చెప్పారు. జనతాదర్శన్ కార్యక్రమంలో సార్వజనికులు ఇచ్చిన ఫిర్యాదులను ఐపీజీఆర్ఎస్ సాంకేతిక వ్యవస్థ ద్వారా లాగిన్ చేసి ఆయా శాఖలకు తక్షణమే ఫిర్యాదులు పంపడం జరుగుతుందని, అనం తరం జిల్లాస్థాయి అధికారుల కాలపరిమితిలో సమస్య పరిష్కరిం చేందుకు చర్య తీసుకోవడం జరుగుతుందన్నారు. తాలూకాస్థాయిలో జనతా దర్శన్ కార్యక్రమం నిర్వహించడం ప్రజలకు అనుకూలంగా ఉంటుందని, కరవు కార ణంగా సండూరు తాలూకాలోని 44 గ్రామాలకు తాగునీటి సమస్య తలెత్తవ చ్చునని, అవసరమైన నీటి వ్యవస్థ ఏర్పాటు చేయాలని ఎమ్మెల్యే ఇ.తుకారామ్ జిల్లా కలెక్టర్ దృష్టికి తీసుకొచ్చారు. సండూరు తాలూకాలో 416 మంది ఉపాధ్యాయులు ఉన్నారు. అయితే పీఈటీ టీచర్లు లేరని, జిల్లా ఖనిజ నిధి గ్రాంట్ల కింద పీఈటీ టీచర్ల నియామకం చేయాలని విజ్ఞప్తి చేశారు. తాలూకా ఆస్పత్రిలో అంబులెన్స్ వాహనాలు సక్రమంగా కార్యం నిర్వహించడంలేదని, వాటికి జీపీఎస్ వ్యవస్థ ఏర్పాటు చేయాలని జిల్లాధికారి దృష్టికి తెచ్చారు. సండూరు-హొస్పేట రహదారిలో వాహనాల సంచారం కారణంగా ట్రాఫిక్ రద్దీ ఏర్పడిందని, రద్దీ కారణంగా తరచూ మార్గంలో వాహనాల రాకపోకల స్తంభన జరుగుతున్నదని, దీనిని నివారించాలని ఎమ్మెల్యే జిల్లా ఎస్పీ రంజిత్‌కుమార్‌బండారు దృష్టికి తీసుకొచ్చారు. జనతా దర్శన్ కార్యక్రమంలో మొత్తం 153 దరఖాస్తులు ప్రజల నుంచి స్వీకరించగా, కార్యక్రమంలోనే 25 ప్రజా ఫిర్యాదుల్ని అక్కడికక్కడే పరిష్కరించారు. ఈ సందర్భంలో జెడ్పీ సీఈఓ రాహుల్‌శరణప్ప సంకనూరు, జిల్లా ఎస్పీ రంజిత్‌కుమార్ బండారు, అసిస్టెంట్ కమిషనర్ హేమంత్‌కుమార్, జిల్లా అరణ్య సంరక్షణాధికారిణి సందీప్‌సూర్యవంశీ, ఏడీసీ మహ్మద్ జుబేరా, డీయస్పీ ప్రసాద గోఖలే, డీహెచ్ఓ డాక్టర్ వై.రమేష్ బాబు, సండూరు తహసీల్దార్ అనిల్‌కుమార్, తాలూకాస్థాయి అధికారులు, రెవెన్యూ సిబ్బంది, ప్రజా ప్రతినిధులు, స్థానికులు పాల్గొన్నారు.

## పంటల సాగుకై సౌత్ కెనాల్‌కు నీటిని విడుదల చేయండి - ముంటిమడుగు కేశవరెడ్డి

గార్లదిన్నె, అక్టోబర్ 16 ప్రభాతవార్త

గార్లదిన్నె మండలం తెలుగుదేశం పార్టీ నాయకులు కలిసి సోమవారం పెనకచర్ల డ్యాం, సౌత్ కెనాల్‌కు నీరు విడుదల విష యమై జిల్లా కలెక్టర్‌కి వినతిపత్రం అందజేశారు. శింగనమల నియోజకవర్గం ద్విసభ్య కమిటీ సభ్యులు ముంటిమడుగు కేశవరెడ్డి ఆధ్వర్యంలో గార్లదిన్నె మండల నాయకులు రైతులు, పెద్ద ఎత్తున పాల్గొని కలెక్టర్ కార్యాలయంలో కలెక్టర్‌కు వినతిపత్రం సమర్పించగా వారు డ్యాంను సందర్శించి నీటి సామర్థ్యాన్ని బట్టి రైతులకు సాగుకు, తాగునీరుకై హెచ్ఎల్‌సి అధికారులతో సమావేశం అనంతరం నీటిని విడుదల చేయడం జరుగుతుందని వారు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో మాజీ జడ్పిటిసి విశాలాక్షి, మండల కన్వీనర్ పాండు, టిడిపి నాయకులు గేట్ కృష్ణారెడ్డి టిఎన్‌టియుసి జిల్లా అధికార ప్రతినిధి బాబయ్య, జిల్లా తెలుగు యువత అధికార ప్రతినిధి డాబా జగదీష్, తెలుగు యువత మండల అధ్యక్షుడు శ్రీనాథ్‌నాయుడు, మాజీ సర్పంచులు సుంకా గంగాధర్, శివయ్య, ఇల్లూరు వన్నూరు సురేష్, మాజీ మండల కన్వీనర్ గోరకాటి వెంకటేష్, జయరాం, బిసి సెల్ శేఖర్, గుర్రం శీనా, బట్ట చిదంబరప్ప, యూనిట్ ఇన్‌చార్జ్ అశోక్, నల్లప్ప, రామాంజినేయులు భూత్ ఇన్‌చార్ ్జ భాస్కర్ తెలుగుదేశం పార్టీ మండల నాయకులు గ్రామ నాయకులు రైతులు తదితరులు పాల్గొన్నారు.



వినతిపత్రం అందజేసిన నాయకులు

## 7 బాక్సుల కర్ణాటక మద్యం స్వాధీనం

అనంతపురం న్యూటౌన్, అక్టోబర్ 16 ప్రభాతవార్త

అనంతపురం జిల్లా సెబ్ అడిషనల్ ఎస్పీ జి.రామకృష్ణ ఆదేశాల మేరకు అనంతపురం సెబ్ అధికారులు సోమవారం ఉదయం కూడేరు మండలం మ రుట్ల 2 గ్రామంలో దాడులు చేయగా వై. శివయ్య అను వ్యక్తి ఇంటి పరిసరాల్లో 7 బాక్సులలో మొ త్తం 672 కర్ణాటక మద్యం టెట్రా పాకెట్ల్ స్వాధీనం చేసుకున్నారు. సదరు వై.శివయ్య పరారీలో ఉన్నందున అతడిపై అనంతపురం సెబ్ స్టేషన్‌లో కేసు నమోదు చేసి దర్యాప్తుచేపట్టారు. ఈ దాడులలో అనంతపురం సెబ్ ఇన్స్‌పెక్టర్ ఆర్.రవీంద్ర సెబ్ ఇంటెలిజెన్స్ ఇన్స్‌పెక్టర్ నరసనాయుడు, సిబ్బంది పాల్గొన్నారు.



పట్టుకున్న మద్యాన్ని చూపుతున్న పోలీసులు

## గాయత్రిదేవి అలంకరణలో అమ్మవారు

అనంతపురం ఓల్డ్‌టౌన్, అక్టోబర్ 16 ప్రభాతవార్త

దసరా సందర్భంగా స్థానిక అర్బన్ బ్యాంకు ఆవరణలో ఏర్పాటు చేసిన దుర్గాష్టమి వేడుకల్లో రెండవ రోజు గాయత్రిదేవి అలంకరణలో అమ్మవారు దర్శనమిచ్చారు. రెండవ రోజు పూజా కార్యక్రమానికి రాయలసీమ కో ఆపరేటివ్ సెంటర్ ప్రిన్సి పల్ శ్రీనివాసులు సతీసమేతంగా హాజరై పూజలు నిర్వహించి తీర్థప్రసాదాలు స్వీకరించారు. అనంతరం బ్యాంకు పాలకవర్గం సభ్యులు వారిని ఘనంగా సన్మానించారు. సామాజిక సేవా కార్యక్రమాల ద్వారా నగర ప్రజలకు అందుబాటులో వుండడం వల్ల బ్యాంకు ఆర్థిక పురోగతి సాధిస్తుందని, భవిష్యత్తులో బ్యాంకు అభివృద్ధి కార్యక్రమాల్లో మా వంతు సహాయ సహకారాలు అందిస్తామని ప్రిన్సి పాల్ తెలిపారు. ఈ కార్యక్రమంలో బ్యాంకు చైర్మన్ జెవెల్ మురళీధర్, వైస్‌చైర్మన్ కృష్ణకుమార్, డైరెక్టర్లు గోల్డ్‌బాష, సుంకర రమేష్, మాగిశెట్టి చంద్రశేఖర్, చింతా భాస్కర్, వడ్డె మణి, టిఎన్ఎస్ఎఫ్ లక్ష్మీనరసింహ, బ్యాంకు మాజీ మేనేజర్ లోక్‌నాథ్, అడ్వకేట్ భాస్కర్‌రెడ్డి, సిఇఒ విజయభాస్కర్, బ్యాంకు సిబ్బంది పాల్గొన్నారు.



గాయత్రిదేవి అలంకరణలో అమ్మవారిని అలంకరించిన దృశ్యం

## కాంగ్రెస్ పార్టీ ఏటీఎం ప్రభుత్వం డౌన్‌డౌన్

### - బళ్లారిలో బీజేపీ కార్యకర్తల భారీ ప్రతిఘటన

బళ్లారి, అక్టోబర్16, ప్రభాతవార్త ; రాష్ట్రంలోని కాంగ్రెస్ పార్టీ ప్రభుత్వం అవినీతి అక్రమాలతో ఏటీఎం ప్రభుత్వంగా ఉన్నదని, ప్రజా వ్యతిరేక విధానాలతో అనేక అక్రమాలకు పాల్పడుతు న్నదని నినాదాలు చేస్తూ వందలాది మంది బీజేపీ కార్యకర్తలు నగరంలో భారీ ప్రతిఘటన చేపట్టారు. రాష్ట్ర బీజేపీ పిలుపు మేరకు సోమవారంనాడు రాష్ట్రవ్యాప్తంగా అన్ని జిల్లా కేంద్రాల్లో నిరసన ప్రదర్శనలు జరపాలన్న ఆదేశం మేరకు బళ్లారిలో పార్టీ కార్యకర్తలు స్థానిక రాయల్‌సర్కిల్‌కు చేరుకొని ప్రభుత్వానికి వ్యతిరేకంగా నినాదాలు చేశారు. మాజీ ఎమ్మెల్యే గాలి సోమశేఖర్‌రెడ్డి, ఎమ్మెల్సీ వై.ఎం. సతీష్, బీజే పీ జిల్లా అధ్యక్షుడు గోనాళ్ మురహరగౌడ, సీనియర్ నాయకులు కె.ఎ.రామలింగప్పల నేతృత్వంలో జరిగిన ప్రతిఘటనలో కాంగ్రెస్ ప్రభు త్వపు అక్రమ పాలనపై తీవ్రంగా ఖండించారు. గాలి సోమశేఖర్‌రెడ్డి మాట్లా డుతూ బెంగళూరులో అంబికాపతి అనే కాంట్రాక్టర్ ఇంటిలో బెడ్రూమ్‌లో మంచం కింద రూ.42 కోట్ల నగదు డబ్బును ఐటీ అధికారుల దాడిలో పట్టు బడిందని, ఇది కాంట్రాక్టర్ నుంచి కమీషన్ రూపంలో వచ్చిన డబ్బు అని, కాంట్రాక్టర్‌లకు చెల్లించాల్సిన బాకీ డబ్బు రూ.650 కోట్లకు ప్రతిగా కాంట్రాక్టర్‌లు ఇచ్చిన కమీషన్ రూ.42 కోట్లేనని, ఇదిగాకుండా వివిధ మా ర్గాల నుంచి అక్రమంగా వేలాది కోట్ల రూపాయలను సేకరించి ఐదు రాష్ట్రాల్లో జరుగు తున్న ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ అభ్యర్థుల కోసం ఖర్చు పెట్టేందుకు పోగుచేసిన కలెక్షన్ డబ్బు అని ఆరోపించారు. అందుకే కాంగ్రెస్ పాలిట కర్ణాటక ఏటీఎంగా మారిందని, కలెక్షన్ కేంద్రంగా ఉన్నదని తీవ్రస్థాయిలో ధ్వజమెత్తారు. రాష్ట్రంలో తీవ్ర కరవుకు గురైన రైతులు, ప్రజలకు ఎటువంటి పరిహార చర్యలు ప్రారంభం కాలేదు. తీవ్ర విద్యుత్ కోతతో ప్రజలు, విద్యార్థులు తల్లడిల్లిపోతున్నారు. ప్రభుత్వ అధికారులు, ఉద్యోగుల బదిలీల విషయమై భారీ స్థాయిలో డీలింగ్ జరుగు తున్నదని, ఇటువంటి ప్రభుత్వం కర్ణాటక ప్రజలకు అవసరమా? దీని పై సమగ్ర దర్యాప్తు చేపట్టా లని, నిందితులకు శిక్ష విధించాలని డిమాండ్ చేశారు. సుమారు గంటసేపు బీజేపీ కార్యకర్తలు ప్రభుత్వానికి వ్యతిరేకంగా నినాదాలు చేశారు.



బళ్లారిలో ప్రతిఘటన జరుపుతున్న బీజేపీ కార్యకర్తలు

**CHANGE OF NAME**
I, MAKANDAR MUTANZ BEGUM (old Name), W/O MAKANDAR SHOWKATH ALI KHAN H.NO 3/37.GADANG VIDI .VTC. PENUKONDA- SRI SATHYA SAI DIST A.P. PIN 515110 Changing my name from MAKANDAR MUTANZ BEGUM (old Name) to **MAKANDAR MUNTHAJ BEGAM**(new name). Hence forth, I am being called **MAKANDAR MUNTHAJ BEGAM** for all purposes.

## ఈవిఎంలు, వివి ప్యాట్స్‌ల ఫస్ట్‌లెవల్ చెకింగ్ కార్యక్రమం ప్రారంభం
### - జిల్లా కలెక్టర్ ఎం.గౌతమి

అనంతపురం కలెక్టరేట్, అక్టోబర్ 16 ప్రభాతవార్త

అత్యంత అప్రమత్తంగా వుంటూ ఈవిఎంలు, వివి ప్యాట్స్‌ల ఫస్ట్ లెవల్ చెకింగ్ కార్యక్రమాన్ని జాగ్రత్తగా చేపట్టాలని జిల్లా కలెక్టర్ ఎం.గౌతమి ఆదేశించారు. సోమవారం అనంతపురంలోని పాత ఆర్డీఒ కార్యాలయం కాంపౌండ్‌లో వున్న ఈవిఎంల గోడౌన్‌లోని ఈవిఎంలు, వివి ప్యాట్స్‌ల ఫస్ట్ లెవల్ చెకింగ్ కార్యక్రమం మొదలు పెట్టడం జరిగింది. ఈ కార్యక్రమం జిల్లా కలెక్టర్ ఆధ్వర్యంలో ప్రారంభించారు. ఈ సందర్భంగా అందరి సమక్షంలో ఆయా ఈవిఎంల స్టోర్ రూములను తెరిపించి ఫస్ట్ లెవల్ చెకింగ్ కార్యక్రమాన్ని మొదలుపెట్టారు. ఎన్నికల కమీషన్ ఆదేశాల మేరకు ఈ నెల 16 నుండి నవంబర్ 10వతేదీ వరకు ఫస్ట్ లెవల్ చెకింగ్ కార్యక్రమం నిర్వహించడం జరుగుతుందని, ఫస్ట్ లెవల్ చెకింగ్‌ను రోజు ఉదయం 9 గంటల నుండి సాయంత్రం 7 గంటల వరకు నిర్వహించనున్నారు. ఈ కార్యక్రమంలో డిఆర్ఒ గాయత్రీదేవి, ఆర్డీఒలు మధుసూదన్, రవీంద్ర, తహశీల్దార్ శ్రీధర్ మూర్తి, ఎన్నికల విభాగం డిప్యూటి తహశీల్దార్ కనకరాజు, ఎన్నికల విభాగం సీనియర్ అసిస్టెంట్ శామ్యూల్, గుర్తింపు పొందిన రాజకీయ పార్టీల నాయకులు, తదితరులు పాల్గొన్నారు.



ఈవిఎంల గోడౌన్‌ను పరిశీలిస్తున్న జిల్లా కలెక్టర్ ఎం.గౌతమి, అధికారులు

## జాతీయ స్థాయికి ఎంపికైన విద్యార్థిని అభినందించిన సంయుక్త కలెక్టర్, డిఇఓ

కొత్తచెరువు,అక్టోబర్ 16, ప్రభాతవార్త

అనిమల్ రిఫలెంట్ ప్రాజెక్టు ద్వారా ఈ నెల 9 నుండి 11 తేది వరకు జరిగిన జాతీయ స్థాయి ఇన్స్‌పైర్ మనక్ సైన్స్ ఫేర్‌లో శ్రీ సత్యసాయి జిల్లా లేపాక్షి మండలం పులమతి జడ్పి ఉన్నత పాఠశాల నుండి ఎంపికైన విద్యార్థి ఎస్.రహీం జిల్లా ఇన్‌చార్జ్ సంయుక్త కలెక్టర్ కె.కార్తీక్, డిఇఒ మీనాక్షి, ఆర్‌డిఒ భాగ్యరేఖలు అభినందించారు.ఈ మేరకు సోమవారం విద్యార్థి తోపాటు, గైడ్ టీచర్ గిరిధను అభినందించి ప్రశంసా పత్రం, మెమెంటోలను అందించారు.

జాతీయ స్థాయిలో 441 ప్రాజెక్టులో 60 ప్రాజెక్టులు ఎంపి కయ్యాయని, అందులో మన రాష్ట్రం నుండి నాలుగు ప్రాజెక్టులు ఎంపిక కావడం జరిగిందని జిల్లా విద్యాశాఖ అధికారి మీనాక్షి తెలియజేశారు.



ఎంపికైన విద్యార్థికి ప్రశంసా పత్రం అందిస్తున్న సంయుక్త కలెక్టర్

పర్తి

## ఎంపి నిధులతో సిమెంట్ రోడ్డుకు భూమి పూజ

రొద్దం, అక్టోబర్ 16 ప్రభాతవార్త

రొద్దం గ్రామ పంచాయితీ చిన్నగువ్వలపల్లిలో ఎంపి నిధులు 48 లక్షలతో గ్రామంలోకి వెళ్లే రహదారికి సిమెంట్ రోడ్డును ఎంపి, ఎమ్మెల్యే చేతులు మీదు గాప్రారంచారు. తరువాత పెద్దల గువ్వలపల్లి జడ్పిహెచ్ఎస్‌లో ఏర్పాటు చేసిన జగనన్న ఆరోగ్య సురక్ష కార్యక్రమంలో పాల్గొని ప్రసంగించారు. జగనన్న ప్రతి ఒక్కరికీ వైద్యసేవలు అందించాలన్న ఉద్దేశ్యంతో ఇటువంటి కార్యక్రమాలను అందజేస్తున్నట్లు తెలియజేశారు. ప్రతి ఒక్కరూ ఈ కార్యక్రమంలో తమకు ఉన్న సమస్యలపై డాక్టర్లకు తెలియజేసి సంబంధిత వైద్యచికిత్సలు పొందాలన్నారు. ఈ కార్యక్రమంలో ప్రజలు తమకున్నటువంటి దీర్ఘకాలిక జబ్బులను నయము చేసుకోవటానికి చక్కటి అవకాశం అని చెప్పడం జరిగింది. ఈ కార్యక్రమంలో వైఎస్ఆర్‌సిపి నాయకులు యం పిపి చంద్రశేఖర్, స్వచ్ఛ ఆంధ్రస్టేట్ డైరెక్టర్ బి.నారా యణరెడ్డి, జెట్టి మారుతిరెడ్డి, రాజారెడ్డి, మార్కెట్‌యార్డు చైర్మన్ కలిపి శ్రీనివాసులు, కన్వీనర్ బోయ తిమ్మయ్య, రాజగోపాల్‌రెడ్డి, స్థానిక సర్పంచు పి.రూప, సచివాలయాల కన్వీనర్ ఆర్‌ఏ రవిశేఖర్‌రెడ్డి, జెట్టి అంజనరెడ్డి, కృష్ణారెడ్డి, యం ఆర్ఓ, యంపిడిఓ, ఈఓఆర్డి, డాక్టర్లు, సచివాలయ సిబ్బంది, వాలెంటీర్లు, నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.



రోడ్డు పనులకు భూమి పూజ చేస్తున్న దృశ్యం



మాట్లాడుతున్న ఎమ్మెల్యే శంకర్‌నారాయణ

## చంద్రబాబు అక్రమ అరెస్టుకు నిరసనగా శివాలయంలో ప్రత్యేక పూజలు
### - బండారు శ్రావణిశ్రీ

గార్లదిన్నె, అక్టోబర్ 16 ప్రభాతవార్త

గార్లదిన్నె మండల పరిధిలోని మర్తాడు గ్రామంలో తెలుగుదేశం పార్టీ నియోజకవర్గ ఇన్‌చార్జ్ బండారు శ్రావణిశ్రీ ఆధ్వర్యంలో మార్తాడు గ్రామంలో శివాలయంలో చంద్రబాబు అక్రమ అరెస్టులకు నిరసనగా 101 టెంకాయలతో ప్రత్యేక పూజలు నిర్వహించి అనంతరం మర్తాడు గ్రామం మొత్తం తెలుగు దేశం పార్టీ నాయకులతో కలిసి కాకడాలతో ర్యాలీ నిర్వహించడం జరిగింది. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ.. రాష్ట్రంలో వైకాపా ప్రభుత్వం అవినీతి సామ్రాజ్య చక్రవర్తి వలె నియంత పాలన పరిపాలించడం సమంజసం కాదని ప్రభుత్వంపై విపక్ష నాయకులు ఎక్కడైనా ప్రశ్నిస్తే అలాంటి నాయకులని ఎలాంటి కేసులు లేకుండా అక్రమ అరెస్టులతో నిర్బంధించి ఎక్కడికి ఎక్కడ ప్రజా గళాన్ని వినిపించకుండా అరెస్టులతో వారు ప్రభుత్వాన్ని ముందుకు వెళ్తున్నారు తప్ప అభివృద్ధి పథంలో రాష్ట్రాన్ని నడిపించడం లేదని 40 సంవత్సరాల సుదీర్ఘ రాజకీయ అనుభవం కలిగినటువంటి మాజీ ముఖ్య మంత్రి నారా చంద్రబాబునాయుడుని ఎలాంటి అవినీతి ఆరోపణలు లేకపోయినా అక్రమంగా అరెస్టు చేసి నెల రోజులైనా బంధించడం సమంజసం కాదని ఆయన ఆరోగ్యంపై కూడా తప్పుడు నివేదికలతో ప్రభుత్వం ప్రచారంచేస్తున్నారు తప్ప అసలైన అవినీతి పరులను వదిలేసి నిర్దోషులను నిర్బంధించడం సమంజసం కాదని వారు తెలియజేశారు. పరిపాలిస్తున్నది అంబేద్కర్ రాసిన టువంటి రాజ్యాంగ విధానాలను లేక రాజారెడ్డి విధానాలను అన్నది రాష్ట్ర ప్రజానీకం రాబోవు ఎన్నికలలో ఓటుతోనే జగన్‌మోహన్‌రెడ్డికి సరైన గుణపాఠం తెలియజేస్తారని ఆమె తెలియజేశారు. ఈ కార్యక్రమంలో మాజీ జడ్పిటిసి చిదంబరి దొర ఈశ్వర్‌రెడ్డి పసుపులేటి హనుమత్‌రెడ్డి పెద్దప్ప బిసి బాబు ఓబుల పతి చల్ల నాగరాజు ఐ.రామకృష్ణ గుత్తాహరి సామల మధు డార్లింగ్ సాయి తరుణ్‌కుమార్ ఆచారి పవన్ గణేష్ రమేష్ యాదవ్ దూదు వలి టోపీ వలి కణంపల్లి ప్రసాద్ రమణప్ప, ఎంపిటిసి విశ నాథ్, గంగాధర్, వాల్మీకి నల్లప్ప, జంబులదిన్నె నాగభూషణం పుల్లన్న కోటంక సర్పంచు ఎర్రిస్వామి కృష్ణపురం మాజీ ఎంపిటిసి రామాంజి నేయులు, శంకర్‌రెడ్డినాగభూషణ, పుల్లన్న, మాజీ ఎంపిటిసి రాజు, తాతయ్య, సాములూరు శ్రీనివాస్, లక్ష్మినారాయణ, జిలకర్ శంకర్ తదితరులు పాల్గొన్నారు.





నిరసనలు వ్యక్తం చేస్తున్న బండారు శ్రావణిశ్రీ తదితరులు

## పేదోడి ఇంటి వద్దకే కార్పోరేట్ వైద్యం

కదిరి, అక్టోబర్ 16 ప్రభాతవార్త

.పేదోడి ఇంటి వద్దకే కార్పోరేట్ వైద్యం అందిస్తున్న ఘనత రాష్ట్ర ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డికి దక్కుతుందని కదిరి ఎమ్మెల్యే డాక్టర్ పివి.సిద్దారెడ్డి పేర్కొన్నారు. సోమవారం కదిరి రూరల్ మండలంలోని ఎగువపల్లి గ్రామ సచివాలయం పరిధిలో జగనన్న ఆరోగ్య సురక్ష కార్యక్రమాన్ని ఎమ్మెల్యే ప్రారంభించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ.. గత ప్రభుత్వాలు దేశ చరిత్రలో అమలు చేయనటువంటి సంక్షేమ పథకాలు ఆంధ్రప్రదేశ్‌లో ప్రవేశ పెట్టి అర్హులైన ప్రతి ఒక్కరికీ అందిస్తున్నారన్నారు. దివంగత నేత రాజశేఖర్‌రెడ్డి ఆశయాలకు అనుగుణంగా జగన్ మరో అడుగు ముందుకేసి జగనన్న ఆరోగ్య సురక్ష కార్యక్రమాన్ని తీసుకొచ్చారన్నారు. ఈ కార్యక్రమం ద్వారా ప్రతి ఇంటికీ స్థానిక ఎఎన్ఎం, సిహెచ్ఓ సందర్శించి కుటుంబం యొక్క ఆరోగ్య స్థితిగతులను పరిశీలించి అవసరమైన వారికి ఆరోగ్య సురక్ష కేంద్రానికి కార్యచరణ చేశారన్నారు. ఈ కార్యక్రమాన్ని ప్రతి ఒక్కరూ సద్వినియోగం చేసుకోవాలని కోరారు.

**తారు రోడ్డు ప్రారంభించిన ఎమ్మెల్యే :** కదిరి రూరల్ మండలంలోని కదిరి బ్రాహ్మణపల్లి నుంచి ఎగువపల్లి వరకు రూ.173 లక్షలతో నిర్మించిన నూతన తారు రోడ్డును సోమవారం కదిరి ఎమ్మెల్యే డాక్టర్ పివి.సిద్దారెడ్డి ప్రారంభించారు. కార్యక్రమంలో ఎంపిపి అమర్‌నాథ్‌రెడ్డి, జడ్పిటిసి రాధ భాయి, ఎంపిడిఓ అంజినప్ప, వివిధ శాఖల అధికారులు పాల్గొన్నారు.



ఆరోగ్య సురక్ష పత్రాన్ని అందజేస్తున్న ఎమ్మెల్యే

## చంద్రబాబు స్కిల్ డెవలప్‌మెంట్ కేసులో ఆరోపణలలో సాక్ష్యాలేవీ..?

(మొదటి పేజీ తరువాయి ) సంపదను ఇతర రాష్ట్రాలకు తరలిస్తూ భారతి సిమెంట్ కన్నా ఈ రోజు ఇసుక ధర ఎక్కువైందన్నారు. పేదవారు ఇళుల నిర్మించాలంటే ఇసుక దొరకక ఇల్లు నిర్మించలేకపోతున్నారన్నారు. ఇసుక రీచ్‌ల పేరుట ఇసుక మాఫియాని నడిపారు జగన్‌రెడ్డి అని అన్నారు. లిక్కర్ మాఫియా మద్యపాన నిషేదం చేసి ఎలక్షన్‌లో ఓటు అడుగుతానని చెప్పిన జగన్‌రెడ్డి మద్యం రేట్లు పెంచి జగన్‌రెడ్డి సొంత బ్రాండ్లు ఏర్పాటు చేసి జగన్ ప్రభుత్వమే మద్యం విక్రయించడం వల్ల ప్రజలు అనారోగ్యానికి రైతు ఆసుపత్రిల్లో చుట్టూ తిరుగుతూ ప్రజల జీవితంతో జగన్ ఆటలాడుతున్నారన్నారు. ఆరోగ్యశ్రీలో షరతులు పెట్టడం వల్ల వల్ల ఆరోగ్యశ్రీ వర్తించక ఆపరేషన్లకు లక్షల లక్షలు పెట్టి వైద్యం చేయించుకుంటున్న ప్రజలకి ఈరోజు జగనన్న ఆరోగ్య సురక్ష అని ఆర్భాటం చెప్పుకుంటున్నారన్నారు. మహిళలపై హత్యాచారాలు ఈ నాలుగున్నర సంవత్సరాలలో మహిళలపై అత్యాచారాలు ఎక్కువయ్యాయన్నారు. భూ దందాలు వైసీపీ నాయకులు ప్రభుత్వ భూములను ఎక్కడ వదలడం లేదని మన రాష్ట్రానికి ఇదేం ఖర్మ అని బాబు ప్రజలకు తెలియజేశారు. కేంద్రం మెడలు వంచి ప్రత్యేక హోదా తెస్తానని చెప్పిన జగన్ ఇంత వరకు ప్రత్యేక హోదా ఊసే లేదన్నారు. రుషికొండను గుండు గీయించారన్నారు. సిపిఎస్ రద్దు చేస్తానని అధికారంలోకి వచ్చి నాలుగున్నర సంవత్సరాలు అవుతున్నా ఇంత వరకు సిపిఎస్ రద్దు చేయలేదన్నారు. 72 శాతం పూర్తి అయిన పోలవరం ప్రాజెక్టు 2021 నాటికే పూర్తి చేస్తానని చెప్పి జగన్‌రెడ్డి 2023 జగన్ పరిపాలన పూర్తి అవుతున్నప్పటికీ ఇంత వరకు ఐదు శాతం కూడా పూర్తి చేయలేదన్నారు. పరిశ్రమలు తెచ్చి ఉద్యోగాలు కల్పిస్తానని ఇంత వరకు పరిశ్రమలు తెచ్చిన పాపాన పోలేదన్నారు. కమీషన్లకు కక్కుర్తి పడి బాబు తెచ్చిన పరిశ్రమలను పారదోలారన్నారు. పెట్రోల్, డీజిల్, గ్యాస్, నిత్యావసర సరుకుల ధరలు ఆకాశాన్ని అంటుతున్నాయని నారా చంద్రబాబునాయుడుప్రవేశపెట్టిన పథకాలు మహాశక్తి, ప్రతి కుటుంబానికి మూడు సిలెండర్లు, చదువుకున్న వారికి 1500 యువకులకు ఉద్యోగాలు ఇంటింటికీ కొళాయిలు ఇలా ఐదు కోట్ల ఆంధ్రుల భవిష్యత్తుకోసం బాబు షూరిటీ భవిష్యత్తుగకు గ్యారెంటీ కార్యక్రమం నిర్వహిస్తున్న నారాచంద్రబాబునాయుడుని అన్యాయంగా అక్రమంగా అరెస్టు చేశారన్నారు. ఆరోపణలో ఇంత వరకు ఆధారాలే లేవన్నారు. సైకో సీఎం జగన్‌రెడ్డి ఎట్లా గెలవలేను అని తెలిసి కక్ష పూరితంగానే జగన్ 16నెలలు జైల్లో ఉన్నాడు కాబట్టి ప్రతిపక్ష నేత కూడా జైల్లో ఉండాలని రాజ్యాంగాన్ని పక్కనపెట్టి రాజారెడ్డి రాజ్యాంగాన్ని అమలు చేస్తూ జగన్‌రెడ్డి దందా చేస్తున్నారన్నారు. ఎన్ని చేసినా నారాచంద్రబాబునాయుడు మచ్చలేని చంద్రుడిగా బయటికి వస్తారన్నారు. మూడు సార్లు ముఖ్యమంత్రిగా ప్రజల కోసం శ్రమించిన వ్యక్తి మా అధినేత చంద్రబాబునాయుడు అన్నారు.

### ఎలక్ట్రికల్ స్కూటర్ షోరూంను ప్రారంభించిన ఎమ్మెల్యే తోపుదుర్తి ప్రకాష్‌రెడ్డి



ఎలక్ట్రికల్ స్కూటర్ షోరూమ్‌ను ప్రారంభిస్తున్న ఎమ్మెల్యే తోపుదుర్తి ప్రకాష్‌రెడ్డి



స్కూటర్ ను పరిశీలిస్తున్న ఎమ్మెల్యే

అనంతపురం, అక్టోబర్ 16 ప్రభాతవార్త బ్యూరో

ఎంఎస్‌కె ఎలక్ట్రిక్ ఆటో మొబైల్స్ ఆధ్వర్యంలో అనంతపురం నగరంలోని కళ్యాణదుర్గం బైపాస్ రోడ్డులో కిత్తగా ఏర్పాటు చేసిన ఎలక్ట్రికల్ స్కూటర్ షోరూమ్‌ను (జాయ్ ఈ బైక్) ఎమ్మెల్యే తోపుదుర్తి ప్రకాష్‌రెడ్డి సోమవారం ప్రారంభించారు. ఈ సందర్భంగా స్కూటర్ వివరాలను అడిగి తెలుసుకున్నారు.

## మాజీ మంత్రి అమ్మవారికి పూజలు

రామగిరి, అక్టోబర్ 16 ప్రభాతవార్త

శ్రీశోభకృత్ నామ సంవత్సర దసరా దేవి నవరాత్రి ఉత్సవాల సందర్భ ంగా రామగిరి మండలం, వెంకటాపురంలోని యల్లమ్మ అమ్మ వారి ఆలయంలో శ్రీగాయత్రి దేవి అవతారంలో, సకల మంత్రాలకి మూలమైన శక్తిగా, వేదమాతగా ప్రసిద్ధి పొంది ముక్తా, విద్రుమ, హేమ నీల, దవళ వర్ణాలతో ప్రకాశించు పంచ ముఖాలతో దర్శన మిచ్చిన సంధ్యావందన దేవత గాయత్రి దేవి అవతారంలో భక్తులకు దర్శనమిచ్చారు. ఈ తల్లి శిరస్సులో బ్రహ్మ, హృదయములో విష్ణువు, శిఖలో రుద్రుడు నివసిస్తుండగా త్రిమూర్త్యాంశగా గాయత్రిదేవి వెలుగొందుతున్నది. సమస్త దేవతా మంత్రాలకి గాయత్రి మంత్రంతో అనుబంధం ఉంది. గాయత్రి మంత్రంతో సంప్రోక్షణ చేసిన తరువాతే ఆయా దేవతలకు అన్నాదులు, ప్రసాదాలు నివేదన చేయబడుతాయి. గాయత్రి అమ్మవారిని దర్శించడం వలన ఆరోగ్యం లభిస్తుంది. గాయత్రి మాతను వేదమాతగాకొలుస్తూ, గాయత్రి మాతను సందర్శించడం వలన సకల మంత్ర సిద్ధి తేజస్సు జా ఒనము పొందుతారు.



అమ్మవారికి పూజలు నిర్వహిస్తున్న మాజీ మంత్రి పరిటాల సునీత

## ధనార్జనే ధ్యేయంగా కొండను యథేశ్చగా తవ్వేస్తున్నారు

(మొదటి పేజీ తరువాయి ) వివరాల్లోకి వెళ్తే పామిడి మండలం సోరకాయలపేట పులికనుమ పెద్దమ్మ దేవాలయం సమీపంలో ఉత్తరకాలువ ప్రక్కనున్న కొండను గుంతకల్లుకు చెందిన ఓ వైసీపీ నాయకుడు, ఎద్దులపల్లి, సోరకాయలపేట, దేవరపల్లి గ్రామాలకు చెందిన ఆపార్టీ నాయకులు కలిసి దనార్జనే ధ్యేయంగా పల్లెసీమల ఆస్తులను ద్వంసం చేయటానికి శ్రీకారం చుట్టారు. ఫలితంగా ప్రకృతి మానని గాయంగా తయారై పర్యావరణానికి తీరని హాని కలిగించి భవిష్యత్తు ప్రమాదకరంగా మారే ప్రమాదముంది. ఉత్తరకాలువకు సంబందించిన పనులను దక్కించుకున్న సంబందిత కాంట్రాక్టర్ ఆ పనులను గుంతకల్లుకు చెందిన ఓ వైసీపీ నాయకుడు, ఎద్దులపల్లి, సోరకాయలపేట, దేవరపల్లి గ్రామాలకు చెందిన ఆపార్టీ నాయకులకు గుడ్‌విల్‌కు ఇవ్వగా వారంతా కొండను హిటాచి, జేసిబిలతో తవ్వి పెద్దఎత్తున ట్రిప్పర్లతో గ్రావెల్ (గరుసు)ని తరలిస్తూ ప్రకృతి సంపదను కొల్లగొడుతున్నారు.

ఉత్తరకాలువ పనులను దక్కించుకున్న సంబందిత కాంట్రాక్టర్‌కు వర్క్‌ఆర్డర్‌లో గ్రావెల్‌ను తరలించుకోవటానికి మరోచోట అనుమతులు ఉన్నటప్పటికీ వాటిని ఏమాత్రం పట్టించుకోకుండా ఉత్తరకాలువ ప్రక్కనున్న కొండలో హిటాచి, జేసిబిలతో యథేశ్చగా తవ్వకాలు చేపడుతూ పెద్దఎత్తున్న ట్రిప్పర్లతో గ్రావెల్‌ను తరలిస్తూ పర్యావరణానికి తీరని నష్టాన్ని కలిగిస్తున్నారు. పర్యావరణాన్ని సంరక్షించటానికి మొక్కలను పెంచండి.. కొండలను రక్షించం డి.. పచ్చని వాతావరణాన్ని తీసుకొచ్చే విదంగా ముందుకు సాగండి అంటున్న ప్రభుత్వం అందులో బాగమైన అధికార యంత్రాంగం అందుకు విరుద్దంగా కొండను పూర్తిగా ద్వంసం చేస్తున్నప్పటికీ పట్టించుకోకపోవటంలో ఆంతర్యమేమిటో అంతుపట్టని విదంగా తయారైంది. రాష్ట్రంలో అధికారాన్ని చెలాయిస్తున్న జగన్మోహన్‌రెడ్డి నాయకత్వంలోని వైసీపీ ప్రభుత్వం పారదర్శకంగా పాలనను అందిస్తామని గత ప్రభుత్వాలకు బిన్నంగా వ్యవహరిస్తామని రాష్ట్రాభివృద్ధి ప్రజాసంక్షేమానికి పెద్దపీట వేస్తూ ప్రకృతి సంపదైన పల్లెసీమల ఆస్తులను పరిరక్షిస్తామని ప్రకటిస్తున్నప్పటికీ ఇక్కడి అధికారపార్టీకి చెందిన నాయకులు మాత్రం పల్లెసీమల సహజ సంపదైన కొండను యథేశ్చగా తవ్వుతూ సొమ్ము చేసుకుటుండటం ద్వార వారే ప్రభుత్వ లక్ష్యాన్ని పాతరేస్తున్నారన్నది పలువురి వాదన. అధికారం మాదే.. ఏదైనా చేస్తాం.. ఎవరైనా ప్రశ్నిస్తే ఎమ్మెల్యే మనుషులం అంటుండటం ద్వార నిజంగానే ఆ ఎమ్మెల్యే వీరికి అండదండలు అందిస్తున్నారా.. అన్న అనుమానాలు రేకెత్తుతున్న తరుణంలో గనులు భూగర్భ, విజిలెన్స్, రెవెన్యూ, పోలీస్, పర్యావరణ శాఖల అధికారులు అటువైపు కన్నెత్తి చూడకపోవటంతో సర్వత్ర చర్చానీయాంశంగా మారింది. కొండను తవ్వి గ్రావెల్‌ను తరలించటంలో వీరికి వైసీపీ అధినాయకుల అండువల్లనే ఆయాశాఖల అధికారులు కూడా లోపాయికార ఒప్పందానికి గ్రీన్‌సిగ్నల్ ఇచ్చి గ్రావెల్ దోపిడికీ సహకారం అందిస్తున్నారని పారదర్శకమైన పాలనను అందిస్తామని ప్రకటిస్తున్న పాలకులు చెప్పేది ఒకటి చేసేది మరొకటని తమ పార్టీకే చెందిన నాయకులే ప్రకృతి సహజ సంపదను కొల్లగొడుతున్నా పంటించుకోకపోవటమే అందకు నిదర్శనం అని పలువురు వాఖ్యానిస్తుండటం కొసమెరుపు. ప్రస్తుత నేపద్యంలో గ్రామాల్లో పర్యటిస్తున్న ప్రజాప్రతినిధులు, అధికారులు, జిల్లాస్థాయి అధికారులు సైతం ప్రజల అభిప్రాయాలను గౌరవించండి.. వారి సమస్యల సత్వర పరిష్కారానికి చర్యలు చేపట్టండి.. ప్రజలు, రైతులకు అన్యాయం జగురుతే జగన్మోహన్‌రెడ్డి ప్రభుత్వం సహించబోదని మీకు సహకరిస్తాం..

ప్రభుత్వ లక్ష్యాన్ని ముందుకె తీసుకెళ్ళాలని.. ఏవైనా సమస్యలొస్తే మా దృష్టికి తీసుకురావాలని ప్రజలకు దిశానిర్దేశం చేస్తున్న నేపద్యంలో అదే అధికారపార్టీకి చెందిన నాయకులు ప్రకృతి సహజ సంపదను కొల్లగొడుతుండటంపై ఏవిధంగా స్పందిస్తారో వేచిచూడాల్సిందే అని ప్రజలు చర్చించుకుంటుండటం గమనించదగ్గ విషయం. ఇప్పటికైనా ఉన్నతాధికారులు స్పందించి పల్లెసీమ సహజ సంపదైన కొండను ద్వంసం చేస్తూ పర్యావరణానికి తీరని నష్టాన్ని కలిగించే విధంగా పనులను నిర్వహిస్తున్న వారిపై చర్యలు తీసుకుంటారా.. లేక అధికారపార్టీకి చెందిన వారే కదా.. మాకేందుకులే.. షరా మామూలేనంటూ వ్యవహరిస్తారా.. అన్నది తేలాల్సి వుంది.



గ్రావెల్‌ను ట్రిప్పర్‌లో వేస్తున్న ఇటాచి.



.ట్రిప్పర్ల రాకపోకలకు అనువుగా ఉత్తరకాలువను పూడ్చివేసిన దృశ్యం.

## ఎమ్మెల్యే పద్మావతి దంపతులను అభినందించిన భాస్కర్



భాస్కర్‌ను సన్మానిస్తున్న సాంబశివారెడ్డి

బుక్కరాయసముద్రం, అక్టోబర్ 16 ప్రభాతవార్త

శింగనమల నియోజకవర్గం స్థాయిలో సోషల్ మీడియా సమావేశంలో బుక్కరాయ సముద్రం మండలం తరుపున వైయస్సార్సీపి సోషల్ మీడియా ప్లాట్ఫారం నందు పి.కొత్తపల్లి గ్రామానికి చెందిన నిమ్మల భాస్కర్ సేవలు గుర్తించి ఎమ్మెల్యే జొన్నలగడ్డ పద్మావతి,రాష్ట్ర ప్రభుత్వ విద్యా సలహా దారులు ఆలూరు సాంబశివారెడ్డి భాస్కర్‌ను సన్మానించినందుకు వారికి అభినందనలు తెలిపారు.

## చంద్రబాబు ఆరోగ్యంతో చెలగాటమాడుతున్నారు



బైక్ ర్యాలీ నిర్వహిస్తున్న టిడిపి నేతలు



బైక్ ర్యాలీ నిర్వహిస్తున్న టిడిపి నేతలు

సందర్భంగా ఆమె మాట్లాడుతూ.. చంద్రబాబు ఆరోగ్యంతో జగన్ చెలగాటమాడుతున్నారని ఆగ్రహం వ్యక్తం చేశారు. ఆయన ఆరోగ్యంపై రోజుకొక మాట చెబుతూ టిడిపి కార్యకర్తలను ఆందోళకు గురి చేస్తున్నారన్నారు. చంద్రబాబుకి ఏమైనా జరిగితే రాష్ట్రంలో పరిస్థితులు ఎలా ఉంటాయో ఒకసారి ఆలోచించుకోవాలని సూచించారు. ఇప్పటికే ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంతో పాటు దేశంలోని అన్ని ప్రాంతాల్లో కూడా చంద్రబాబు అరెస్టును వ్యతిరేకిస్తూ నిరసనలు తెలియజేస్తున్నరని పరిటాల సునీత న్నారు. చిన్న పిల్లాడి దగ్గర నుంచి పండు ముసలి వరకు నిరసనలు తెలియజేస్తున్నా ఈ గుడ్డిప్రభుత్వానికి కనిపించడం లేదని విమర్శించారు. చంద్రబాబుని అరెస్టు చేసి ఇప్పటికే 37 రోజులు గడుస్తున్నా ఇప్పటి వరకు ఒక్క ఆధారం కూడా చూపలేకపోతున్నారన్నారు. ఏదో ఒక అడ్డంకి వేసి చంద్రబాబుని బయటికి రాకుండా చూడాలన్నదే జగన్ సర్కార్ లక్ష్యమని సునీత విమర్శించారు.

## ఉపాధ్యాయ సమస్యలు పరిష్కరించండి
### - పిఆర్‌టియు నేతల డిమాండ్

అనంతపురం న్యూటౌన్, అక్టోబర్ 16 ప్రభాతవార్త

నేడు విజయవాడలో జరిగిన రాష్ట్ర కార్యవర్గ సమావేశంలో ఉమ్మడి అనంతపురం జిల్లా పిఆర్‌టియు నాయకులు విష్ణవర్దన్‌రెడ్డి చంద్రశేఖర్‌రెడ్డి పలు ఉపాధ్యాయ సమస్యలపై రాష్ట్ర కార్యవర్గ సమావేశంలో తమ వాణిని వినిపించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. ప్రధానంగా ఉపాధ్యాయుల జీతాలకు సంబంధించిన అన్ని సమస్యలను పరిష్కరింపజేయాలని, నూతన పిఆర్‌సి ఏర్పాటుకు చొరవ తీసుకోవాలని, పెండింగ్‌లో ఉన్న డిఎలను వెంటనే చెల్లించాలని, ఇంత వరకు రిలీజ్ కానీ పాఠశాల గ్రాంట్స్ విడుదల చేయించాలని, పాఠశాలల విద్యుత్ బల్లులను ప్రభుత్వం చెల్లించే విధంగా వెంటనే ప్రభుత్వంపై ఒత్తిడి తెచ్చి ఉత్తర్వులు సాధించాలని వారు రాష్ట్ర సంఘాన్ని కోరారు.



రాష్ట్ర కార్యవర్గ సమావేశంలో పిఆర్‌టియు నేతలు

## చంద్రబాబు చట్టానికి అతీతుడా

(మొదటి పేజీ తరువాయి ) వైసీపీ పాలనలో అవినీతికి ఆస్కారం లేకుండా ప్రజల గుమ్మం వద్దకే అర్హత ప్రామాణికంగా సంక్షేమ పథకాలను అందిస్తూ ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి ప్రజల మన్ననలు చూరగొంటున్నారన్నారు. అందుకు భిన్నంగా గత ఐదేళ్ల పాలనలో ప్రతి స్కీంలోనూ స్కాంలకు పాల్పడిన వారు చేసిన అవినీతి ఆధారాలతో సహా బయటపడుతున్నాయని పేర్కొన్నారు. స్కిల్ డెవలప్‌మెంట్ స్కాంలో చంద్రబాబు ప్రమేయం స్పష్టం కావడం వల్లే కోర్టు ఆయనకు రిమాండ్ విధించిందన్నారు.

తన అవినీతిని కప్పి పుచ్చుకుని చంద్రబాబు అరెస్టుపై రాజకీయ లబ్ది పొందేందుకే టీడీపీ విశ్వప్రయత్నాలు చేస్తున్నారని, విమర్శించారు. 14 ఏళ్లు ముఖ్యమంత్రిగా పని చేసి తన పాలనలో ఏ ఒక్క ప్రజా సంక్షేమ పథకన్ని ప్రజలకు అందించకపోగా స్కాంలకు ఆద్యుడిగా చంద్రబాబునాయుడు నిలిచారని, విమర్శించారు. టీడీపీ నేతలు ఎన్ని జిమ్మిక్కులు చేసినా కొవ్వొత్తులు వెలిగించినా, కంచాలు మోగించినా, చేతులకు సంకెళ్లువేసుకున్నా ప్రజలు ఎవరూ నమ్మేపరిస్థితి లేదని ఎమ్మెల్యే అనంత స్పష్టం చేశారు. కార్యక్రమంలో నగర మేయర్ వసీం, డిప్యూటీ మేయర్లు వాసంతి సాహిత్య, కొగటం విజయభాస్కర్‌రెడ్డి, వైసీపీ సీనియర్ నేత అనంత చంద్రారెడ్డి, కార్పోరేటర్లు నాగవినిత, సాకే చంద్రశేఖర్ తదితరులు పాల్గొన్నారు.

## ధర్మవరంలో రాష్ట్రపతికి రిజిస్టర్ పోస్టులో ఫిర్యాదు

అనంతపురం, అక్టోబర్ 16 ప్రభాతవార్త బ్యూరో

రాష్ట్ర మాజీ ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు అ క్రమ అమరెస్టుకు నిరసనగా ధర్మవరం మాజీ ఎమ్మెల్యే గోనుగుట్ల సూర్యనారాయణ ఆధ్వర్యంలో జరుగుచున్న భారత రాష్ట్రపతి రాష్ట్ర ప్రభుత్వంపై ఫిర్యాదు చేయడానికి కొన్ని రోజులుగా సంతకాల సేకరణ చేశారు. చంద్రబాబు మద్దతుగా సంతకాల సేకరణ కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ విధంగా బత్తలపల్లి మండల పలు రగామాల నుంచి సేకరించిన ఫిర్యాదు పత్రాన్ని సోమవారం మాజీ ఎమ్మెల్యే వరదాపురం సూరి వర్గీయులు బత్తలపల్లి, ధర్మవరం, పోస్టాఫీసులలో రాష్ట్రపతికి రిజిస్టర్ పోస్ట్ పంపించడం జరిగింది. ఈ కార్యక్రమంలో మండలాల కన్వీనర్లు, నాయకులు, అభిమానులు తదితరులు పాల్గొన్నారు.